ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 21, ఏప్రిల్ 2023 16 పేజీలు



## రెవెన్యూ పనులు త్వరితగతిన పరిష్కరించాలి



కలెక్టర్ వి.పి. గౌతమ్

16లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 36

సహర్

ఉ॥ 04 : 29





2 లో..

# ఈ పాపం.. ఎవరిది?

## అమ్మో కరకట్ట.. వ్యాధులకు నిలయం

కాలుష్యం కోరల్లో భద్రాద్రి రామయ్య

శ్వాసకోశ వ్యాధులతో అల్లాడుతున్న వేలాదిమంది బాధితులు

పారిశుద్ధ్యాన్ని గాలికి వదిలేసిన పంచాయతీ సిబ్బంది

రామయ్య భక్తులకు దుర్వాసనలతో స్వాగతం పలుకుతున్న గ్రామపంచాయతీ

డంప్ యార్డ్‌నా ... విషవాయువుల అడ్డానా ..?

కలెక్టర్ గారూ .. ఒక్కసారి మా ప్రాంతంలో పర్యటించండి

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం గ్రామ పంచాయతీలో పారిశుధ్యం పడకేసిందని, ప్రజలు విషవాయువుల భారిన పడుతున్నారని భద్రాచలం రామాలయం కాలుష్య కోరల్లో ఇరుక్కుందని, రామాలయ పరిసర ప్రాంతాల నుండి అనేక కాలనీలు దుర్వాసనలతో భరించలేని కంపు కొడుతున్నాయని సుమారు 15 రోజుల నుండి ప్రతి రోజు సోషల్‌మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నా.. పట్టించుకోకుండా మొద్దు నిద్ర నటిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బందిపై

# రాష్ట్రంలో సర్వమత సామరస్యం

అన్ని మతాలకూ సమాన గౌరవం

మంత్రులు మహమూద్ అలీ, పువ్వాడ అజయ్

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు

ఖమ్మం, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం సర్వమత సామరస్యాన్ని పాటిస్తుందని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లు అన్నారు. రంజాన్ సందర్భంగా ప్రభుత్వం తరుపున స్థానిక సీక్వెల్ రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



2 లో..





2లో...

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు.. సవాలక్ష సందేహాలు

జిఓ 571 ప్రకారమే కేటాయింపు ప్రక్రియ

తన లేఖలో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్

ఎలినేషన్ అనివార్యమేనా ?

ఉచితంగా ఇవ్వడానికి నిబంధనలు అడ్డుకావా ?

ఉత్తర్వు నెంబర్: 243 ప్రకారం "లేఅవుట్" తప్పదా

అశ్వారావుపేట-ప్రభాతవార్త

జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు-ఈ ప్రస్తావనలు ప్రతిపాదనలు దశాబ్దాలుగా వింటున్నవే. ఐతే కొన్ని చోట్ల వీటిని సాధించారు. చాలా చోట్ల విజయం దక్కని నిరంతర పోరాటాలు నిర్విరామంగా సాగుతున్నవే. జనవరి-18న ఖమ్మంలో రా ష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా ఈ ప్రకటనని పునరుద్ఘాటించడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హడావిడి మొదలయింది. ప్రతీ మండలంలో విలేకర్లు కనీస ఇంటి జాగాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అందులో భాగంగానే అశ్వారావుపేట

# రోడ్డు ప్రమాదంలో.. తండ్రీకొడుకు దుర్మరణం







2లో...

- మిన్నంటిన రోదనలు

కొత్తగూడెం, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:

అప్పటి వరకు కలిసి ప్రయాణిస్తున్న తండ్రీకొడుకులు ఇద్దరూ ప్రయాణంలోనే కడతేరారు. ఇద్దరు ఒకేసారి కన్నుమూశారు. ఎలాగైనా తన కొడుక్కి ఉద్యోగం ఇప్పించాలనే ప్రయత్నంతో కుమారుడితో సహా తండ్రి కూడా అసువులు బాశాడు. ఈ సంఘటన అందరినీ కలచివేసింది. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అమలుకున్నాయి. కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ఏరియా జీకేవోసీలో ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న మల్లేష్ (59) ఆయన కుమారుడు అవినాష్ (34)లు కారులో

## నిర్మాణ రంగ కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

- పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్ అనుదీప్



16లో...





16లో...

## ప్రజాస్వామిక లౌకిక శక్తులు ఏకం కావాలి

- సీపీఐ ప్రజా పోరుయాత్ర ముగింపు సభలో కూనంనేని

# ఈ పాపం ఎవరిది?

(మొదటి పేజీ తరువాయి..)

చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు, ప్రజా ఉద్యమం దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. వందలాది మంది సిబ్బందితో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీకి భద్రాచలంలో ఉన్న మెయిన్ రోడ్డు, యు.బీ.రోడ్డు, గ్రామపంచాయతీ రోడ్లు తప్ప మిగిలిన ఏ ప్రాంతాల్లోను పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న దాఖలాలు కనిపించడం లేదని, డ్రైనేజీ పనులను నిర్వహించిన దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. పన్నుల వసూళ్ళలో ముక్కుపిండి వసూళ్ళు చేసే సిబ్బంది తమ కాలనీల సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

**-అమ్మో కరకట్ట .. వ్యాధులకు నిలయం ..**

భద్రాచలానికి డంప్‌యార్డ్ లేదనే సాకుతో గోదావరి కరకట్టను, గోదావరి గర్భాన్ని డంప్‌యార్డ్‌గా మార్చేసిన పంచాయతీ సిబ్బంది నిర్వాకం వలన భద్రాచలానికి మనిహారంగా ఉన్న కరకట్ట పై ప్రయాణించాలంటే అటు రామభక్తులు కానీ, ఇటు స్థానికులు కానీ భయాందోళనకు గురవుతున్నారు. రామాలయం సమీపంలో కరకట్ట మీద నుండి గోదావరి గర్భం లోనికి ప్రతి రోజు పంచాయతీ సిబ్బంది తరలిస్తున్న చెత్త వలన దుర్వాసన వెదజల్లుతుందని కరకట్ట సమీప ప్రాంత రామాలయ భక్తులు, చప్టాదిగువ, అంబసత్రం, ముదిరాజ్‌బజార్ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది చాలదన్నట్లుగా ఇటీవల డంప్ యార్డ్‌లోని నివసించే వందలాది పందులు వింత రోగంతో చనిపోవడం వలన కిలోమీటర్ దూరంలో చుట్టుపక్క ప్రాంత ప్రజలెవ్వరూ నివసించ లేని చోటుచేసుకుంది. అట్టి చనిపోయిన పందులు కుళ్ళి కుసించి పోయిన తరువాత ప్రజలు ఆగ్రహావేశాలకు గురైన పంచాయతీ సిబ్బంది అంతంత మాత్రంగా ఉన్న కరకట్ట ప్రాంతంలో భారీ గుంటలను తవ్వి పూడ్చిపెట్టారు. ఈ తరుణంలో కరకట్ట భద్రతను దృష్టిలో పెట్టుకోకుండా వారి ఇష్టానుసారంగా గుంటలు తవ్వాలని పంచాయతీ సిబ్బందిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా డంప్‌యార్డ్‌లోకి తరలించే చెత్తను ప్రతి రోజు పంచాయతీ సిబ్బంది తగలబెట్టడంతో విషవాయువులతో కూడిన పొగ భద్రాద్రి రామాలయాన్ని మొదలుకుని ముదిరాజ్‌బజార్ మీదుగా కమ్మేస్తున్నది. దీంతో ప్రజలు ఊపిరి ఆడక శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారు. అనేక తరాలుగా ఇక్కడ నివసిస్తున్నామని, ఇటువంటి దుర్భరమైన పరిస్థితి ఎప్పుడు ఎదుర్కోలేదని, వరదలు వచ్చి తగ్గిన తరువాత కూడా ఇంతటి దుర్వాసనలు ఎదుర్కోలేదని ఇక్కడ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. భద్రాచలానికి మణిహారంగా ఉన్న కరకట్టపై ఉదయం భక్తులు పుణ్యస్నానాల కోసం గోదావరికి చేరుకోగానే దుర్వాసనలతో పాటు విషవాయువులతో కూడిన పొగకు బలవుతున్నామని పుణ్యక్షేత్రంలో ఇదేమి పరిస్థితి అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఉదయం కరకట్టపై వాకింగ్ నిర్వహించే వందలాది మంది వాకర్స్ కరకట్టపై వెళ్లడం మానేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సాయంత్రం పట్టణ ప్రజలతో పాటు సుదూర ప్రాంతాల నుండి రామాలయానికి విచ్చేసే భక్తులు ఆహ్లాదకరమైన గోదావరి నుండి వచ్చే చల్లటి గాలిని ఆస్వాదిస్తూ కరకట్టపై గడుపుతారు. అటువంటి ప్రకృతి ప్రేమికులను అటువైపు వెళ్లకుండా గోదావరి పరిసర ప్రాంతమైన కరకట్టను దుర్వాసనలతోను, వాయు కాలుష్యంతోను నింపేసిన ఈ పాపం ఎవరిదని ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంతటి పాపానికి కారుకులైన పంచాయతీ సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**-కలెక్టర్ గారూ .. ఒక్కసారి మా ప్రాంతంలో పర్యటించండి ..**

భద్రాచలం కరకట్ట కింది భాగంలో గోదావరి గర్భంలో ఏర్పాటు చేసిన డంప్ యార్డ్‌లోని చెత్తను తగలబెట్టడం ద్వారాను, వింత రోగాలతో చనిపోయిన పందిళ్ళ దుర్వాసన వలనను అనేక జబ్బుల భారిన పడిన తమ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మా ఆవేదనను వినాలని జిల్లా కలెక్టర్‌ను ముదిరాజ్‌బజార్, అంబాసత్రం, చప్టా దిగువ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ దుర్వాసనలు విషవాయువులతో కూడిన ఈ పొగల నుండి మాకు విముక్తి కలిగించండి మహా ప్రభూ అంటూ ప్రజలు కలెక్టర్‌ను కోరుతున్నారు. ఈ ప్రాంత ప్రజలు ఇక్కడ నివసించడం తమ ఆరోగ్యంతో చెలగాటంగా మారిందని, ఇక్కడి నుండి డంప్‌యార్డ్‌ను తొలగించమని పంచాయతీ కార్యాలయానికి ఎన్ని సార్లు వెళ్ళినా కార్యదర్శి అందుబాటులో లేడని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక చివరికి జిల్లా కలెక్టర్ అయినా ఆదుకుంటారా అని ఆ ప్రాంత వాసులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు-సవాలక్ష సందేహాలు

కూడా. మంత్రివర్యులు పువ్వాడ అజయ్ సిఫార్సుతో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కి వీళ్ళంతా విన్నపాలిచ్చుకున్న ఫలితంగా.., ఆ కార్యాలయం నుంచి "ఆర్‌సి నెంబర్:జి1/862/2023 తేది:11.04.2023 తేదీతో., కొత్తగూడెం ఆర్‌డిఓ ద్వారా స్థానిక తహశీల్దార్‌కి ఓ లేఖ జారీ అయింది. ఇందులో కలెక్టర్ చాలా స్పష్టంగా చెప్పిన అంశాన్ని ఒక్కసారి విశ్లేషించుకోవాలి. ఆయన ఏమంటారంటే "జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కేటాయింపుకోసం అనువైన స్థలాన్ని రఫ్ స్కెచ్ తో ప్రతిపాదించాలని.,జిఓ నెంబర్: 571/2012 ని అనుసరిస్తూ ఈ ప్రక్రియ పూర్తిచేయాలని" కూడా వారా లేఖలో పొందుపరిచారు. ప్రతీ దానికీ ఓ ప్రొసీజర్ ఉంటుంది. ఇందు లో తప్పుపట్టడానికేం ఉండదు. అయితే ఆ ఉత్తర్వు లోని నిబంధనల కనుగుణంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపు అనేది అంత సులువుగా ఉంటుందా అనేదే ఇక్కడ ప్రశ్న. సరే రాజు తలు చుకుంటే దెబ్బలకు కొదువ లేకున్నా.,అందులో రూల్స్‌ని కూడా పాటిం చాల్సి వచ్చినప్పుడే సమస్యలు ఎదురవుతాయేమోననే సంశయాలూ ఉన్నాయి.

**జిఓ 571 చెబుతున్నదేమిటి ?**

ఈ జీఓ ని ఉమ్మడి అంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఇచ్చారు. దాన్నే ఈరోజుకీ అనుసరిస్తున్నట్లు తాజా కలెక్టర్ లేఖని బట్టి స్పష్టం అవుతున్నది. దాన్లో ప్రధానంగా ఏమంటారంటే ప్రభుత్వ భూముల్ని ఎలినేషన్ ద్వారా పొంద డానికి అర్హులైన వారెవరో వివరించారు. ఈ క్యాటగిరిలో జర్నలిస్టులు కూడా ఉన్నారు. కాకపోతే నామమాత్రపు మార్కెట్ విలువ ద్వారా ఇళ్ళ స్థలాలను (సొసైటీలు లేదా సంఘాల ఎంపిక ద్వారా మాత్రమే) ఎలినేట్ చేయమన్నారు. అందుకు అవసరమైన విధివిధానాలను సూచించారు. ఎవరైనా "బిలో పావర్టీ లైన్" వారుంటే అలాంటి సందర్భాల్లో మాత్రమే ఉచితంగా ఇళ్ళ స్థలాల ప్రక్రియ చేసుకోవచ్చని వెసులుబాటు కూడా ఇచ్చారందులో. కాకపోతే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారిని నిర్వచించి గుర్తించడానికి కూడా సహజంగానే ఉత్తర్వుల్లో మరిన్ని నిబంధనలుంటాయి. వాటికి కూడా అధిగమించినప్పుడు మాత్రమే ఉచితానికి అర్హత పొందుతారు. లేకపోతే ఎలినేషన్ అనివార్యమనే దాదాపు ఈ జిఓలో కనిపిస్తున్న అంశం. ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టులకు నిజంగా ఈ ప్రాసెస్ అంతా పూర్తిచేసుకుని హౌస్ సైట్స్ మంజూరయితే తప్ప అప్పుడు గానీ.,దీని పూర్తి స్వరూపాన్ని తెలుసుకోలేము. నామినల్ మార్కెట్ వాల్యూనే కదా.,మహా అయితే బేసిక్ విలువ ఎంతుంటుంది లే, ఆమాత్రం కూడా కట్టలేమా ? అని కూడా అందరూ అనుకోవచ్చు. ఇదీ నిజమే కానీ..,రాష్ట్ర ప్రభుత్వం ఈమధ్య జారీచేసిన "జిఓ58-59" ల్లో ఏం జరిగింది ? ఎవరైతే ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు కట్టుకుని కనీస డాక్యుమెంట్లు లేక అవస్థలు పడుతున్నారో వారినుంచి నామినల్ మార్కెట్ వాల్యూ కట్టించుకుని రెగ్యులర్ చేయమన్నారా లేదా ? తీరా ఏం జరిగింది ? సామాన్యుడికి సాధ్యంకాని ధరలు చెప్పింది ప్రభుత్వం. దీంతో అది చెల్లించలేక చాలామంది ప్రజలు వదిలేసుకున్నారు. ఈ డబ్బే ఉంటే రిజిస్టర్డ్ సైట్స్ కొనుక్కోవచ్చని నొసలు చిట్లించారంతా. అందువల్ల కలెక్టర్ వారు ఇచ్చిన లేఖలో పొందుపరచినట్లుగా జీఓ 571 ప్రకారం ఒకవేళ జర్నలిస్టులు ఎలినేషన్‌కే వెళ్ళాల్సి వస్తే.,ప్రస్తుత ప్రభుత్వం నామినల్ మార్కెట్ వాల్యూ పేరిట మోయలేని భారం పెడితే.,అప్పుడూ కష్టమేగా అనే సందేహాలు తొలిచివేస్తున్నాయి.

**ఇంతేనా..? ఇంకెన్నో సందేహాలు :**

రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ళ క్రితం ఓ వినూత్న ఆలోచన చేసింది. జూన్-2021 లో దీన్ని ప్రజలముందుకు తెచ్చారు. ప్రధాన ప్రాంతాల్లో (ప్రైమ్ ఏరియాస్) అలంకార ప్రాయంగా ఉన్న ప్రభుత్వ భూములను, అలానే ఉపయోగించని ఎసైన్డ్ ల్యాండ్స్‌ని ఇ-ఆక్షన్ ద్వారా అధిక ధరలకు విక్రయించి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని నిర్ణయించారు. ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టులకు నిర్దేశించే ప్రదేశాలు దాదాపు ప్రధాన కూడళ్ళలోనే ఉంటాయి. లేకపోతే అవి నివాసయోగ్యం కావుకదా. మరి ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పథకాలతో ముందుకు వెళుతుండగా, జిఓ 571 ద్వారా నామమాత్రపు ధరకు ఎలినేషన్ కానీ.,దారిద్ర్యరేఖన దిగువనున్న వారిని గుర్తించి ఉచితంగా కానీ.,నివేశన స ్థలాల కేటాయింపులు సాధ్యమేనా అనేది చూడాలి ఏం జరుగుతుందో. అంతా అనుకున్నది అనుకున్నట్లుగా సకాలంలో జరిగితే అందరికీ మంచిదే. ఇందులో ఇంకో సమస్య కూడా కనిపిస్తున్నది. జిఓ నెంబర్: 243/2005 ప్రకారం ఇళ్ళ స్థలాల కేటాయింపులకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేశారు. కండిషన్స్ ఆఫ్ ఎలాట్‌మెంట్ ఛాప్టర్‌లో 6 వ పారాలో పెట్టిన నిబంధన జాగ్రత్తగా గమనించాలి. ఏదయితే సొసైటీలుగా ఏర్పడిన వారికి ఇళ్ళ స్థలాలను కేటాయిస్తారో ( అది ఎలినేషన్ అయినా కాకున్నా ) ఆ ప్రదేశంలో "లేఅవుట్" నిబంధనలు ఉండితీరాలని, ఇందులో ఏదయినా తిరకాసు జరిగితే సంబంధిత సొసైటీల నాయకత్వమే జవాబుదారీగా ఉండాలని కూడా చెప్పారు. మరి ఈ రూల్స్ పాటించాలంటే " ఓపెన్ సైట్-33అడుగుల అంతర్గత రహదారులు-డ్రెయిన్స్ " ఇవన్నీ తీయాలంటే అసలు మనకు ఈరోజున లభ్యమయ్యే స్థలమెంత ? లబ్ధిదారుల సంఖ్యకు ఇది సరిపోతుందా ? ఒకవేళ ఈ నిబంధనలన్నీ అమలయ్యేలా స్థల సేకరణ కావాలంటే అంత పెద్దమొత్తంలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంటుందా ? అనే ప్రశ్నలు కూడా ఎదురవుతున్నాయి. పట్టణంలోని జూనియర్ కాలేజ్ దక్షిణ భాగంలో తెలంగాణా నాల్గవతరగతి ఉద్యోగులు ఓ రెండెకరాల ప్రభుత్వ స్థలాన్ని తమ ఎలినేషన్ కోసం ఎక్స్‌టెన్షన్-2 బ్లాక్‌గా రిజర్వ్ చేసుకుని అక్కడ బోర్డు కూడా పెట్టారు. కాకపోతే ఎలినేషన్ ప్రక్రియ సంపూర్ణమై ప్రభుత్వానికి సొమ్ము చెల్లించినప్పుడు మాత్రమే వారికి దీనిపై పూర్తి హక్కులు వస్తాయనేది నిర్వివాదాంశం. ఎప్పుడో రాబోయే అర్డర్‌కి ఇప్పటినుంచే రిజర్వ్ చేసుకునే వీలుందా అంటే బహుశా ఉండదేమో. సరే దీని సంగతి కాస్త పక్కన పెడితే., రేపొద్దున్న ఇందులో ఆ నాల్గవతరగతి ఉద్యోగులకు ఈ రెండెకరాలు దక్కినా.,ఏవో 24 అడుగుల అంతర్గత రహదారులు తీసేసి డ్రెయిన్స్ లేకుండా ఇళ్ళ స్థలాలు మార్క్‌చేస్తామంటే మా త్రం ఈరోజున్న పరిస్థితులు రూల్ ్స ఒప్పుకోవు. పారిశుధ్యం, మంచినీరు, పిల్లల ఆటస్థలాలు, విశాలమైన రహదారులు ఇలాంటి సౌకర్యాలతో కూడా అధికారిక లేఅవుట్ ఉంటేనే చెల్లుతుంది. లేకపోతే వీరికి కూడా ఇక్కడ అవకాశం ఉండనే ఉండదు.



# రాష్ట్రంలో సర్వమత సామరస్యం

(మొదటి పేజీ తరువాయి..)

సర్వమత సామరస్యాన్ని తెలంగాణ చాటిందని, ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందన్నారు.స తెలంగాణ వచ్చాచ ప్రభుత్వమే ప్రజల పండుగలు నిర్వహించే గొప్ప సంస్కృతిని కేసీఆర్ మొదలు పెట్టారన్నారు. ముస్లింల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏనిమిదేళ్లలో వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ, ప్రతి ఏటా రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ముస్లింలకు దుస్తులను, రంజాన్ కానుకలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేదింటి ముస్లిం మహిళల వివాహం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,00,116 సహాయం షాదీముబారక్ పథకం ద్వారా అందజేస్తున్నదన్నారు. ముస్లింలకు ఉన్నత విద్య అందించాలని ప్రభుత్వం మైనార్టీగ గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. ఇతర సంక్షేమ పథకాల్లోనూ ముస్లింలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ప్రమాణాలతో ఇస్లామిక్ సెంటర్ కమ్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి కోకాపేటలో 10 ఎకరాల స్థలాన్ని కేటియించి భవన నిర్మాణానికి రూ. 40 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ వక్ఫ్ భోర్టు సంస్థలో నిర్మాణాలు, మరమ్మతుల కోసం రూ. 53 కోట్ల గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఏర్పాటు చేయడమే కాకుండా ఉర్దూ అకాడమీ నిర్వహణకు రూ. 40 కోట్లు కేటాయించినట్లు వివరించారు. శాంతియుత సమాజం కోసం ముస్లింలు చేస్తున్న ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని మంత్రులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమూది, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లింలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకు దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్‌కు బయల్దేరారు. గురువారం ఉదయం నకిరేకల్ బైపాస్ శివారులోని కల్వర్టు గోడను కారు ఢీకొట్టింది. దీంతో రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలో విషాదం నెలకొంది. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. మరణవార్త తెలుసుకున్న వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన నకిరేకల్‌కు బయల్దేరి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

# జీతాలు లేక ఇబ్బందులకు గురవుతున్న అర్చకులు

**ఖమ్మం, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా దూప దీప నైవేద్యం సంఘం సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు మునగలేటి రమేష్ శర్మ, కార్యదర్శి భార్గవాచార్యుల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం నగరంలోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, కార్యదర్శి అన్న వర్జుల ప్రసాద్ శర్మ, గౌరవ అధ్యక్షుడు రామలింగేశ్వర శర్మ, కోశాధికారి పవన్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రస్తుతం గత నాలుగు నెలల నుండి జీతాలు రాక ధూప దీప నైవేద్య అర్చకులు ఇబ్బందులకు గురవుతున్నారని, అంతే కాకుండా అ వచ్చేటువంటి రూ. 6 వేల జీతంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని, పెరుగుతున్న ధరలు, విద్యా, ఆరోగ్య అవసరాల దృష్ట్యా అర్చకులకు రూ. 22,500 గా గౌరవ వేతనం పెంచాలని, వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రత కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. వీటి సాధనకు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లా డీడీఎన్ సంఘానికి టీఎన్జీవో సంఘం అనుబంధ సంఘంగా ప్రకటించిందని, డీడీఎన్ చేసే న్యాయమైన పోరాటాలకు పూర్తి సహకారం ఇస్తామని చెప్పారు.

# అదుపుతప్పి బైక్ బోల్తా - యువకుడు దుర్మరణం




లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త: అతివేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... కారేపల్లి మండలం చీమలపాడు గ్రామానికి చెందిన దంసలపూడి కిషోర్ (25) మండలంలోని ఎదురుగడ్డలో ఉంటున్న తన మేనమామ అయిన కిన్నెర వెంకన్న వద్ద ఉంటూ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం తన మేనమామ కొడుకు కిన్నెర రమేష్‌తో కలిసి మృతుడు బైక్‌పై రేగళ్లకు వెళ్లాడు. అయితే రేగళ్లలో చెరువు మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన పెన్సింగ్ స్తంభాలను గుద్దుకొని వరిపొలంలో పడ్డారు. రమేష్‌కు హెల్మెట్ ఉండటంతో తీవ్ర గాయాలయ్యాయి. అయితే వెనక కూర్చున్న కిషోర్ తీవ్ర గాయాలతో మృతి చెందాడు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ



సత్తుపల్లి, ప్రభాతవార్త: మండల పరిధిలోని కొత్తూరు గ్రామ పంచాయతీ రైతు వేదికలో స్వచ్ఛభారత్ మిషన్ పథకం శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు ఎంపిడివో టి. కృష్ణ, ఏపివో, ట్రెనింగ్ మెంబర్స్, ఏపిడి వెంకట రాజు, ఎస్‌బిఎం కో ఆర్డినేటర్ అనూప్‌లు, గౌరవ ఎంపిటీసీ సభ్యులు గ్రామ పంచాయతీలోని పారిశుధ్య నిర్వహణ, పొడి చెత్త మరియు తడి చెత్తను వేరు చేయడం, డంపింగ్ యార్డ్ నిర్వహణ, టాయి లెట్స్ నిర్మాణాలగురించి అలాగే ప్లాస్టిక్ నిర్వహణ, పొడి చెత్త , తడి చెత్త నుంచి ఎరువు తయారు చేయడం మొదలైన అంశాలపై సర్పంచ్‌లకు, ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులకు అవగాహన కల్పించారు.

## ముస్లీంలకు ఎమ్మెల్యే సండ్ర ఇఫ్తార్ విందు




సత్తుపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీంలు నెల రోజుల పాటు ఉపవాస దీక్ష చేస్తున్నటువంటి ముస్లీం సోదరులకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ప్రతి ఏటా రంజాన్ మాసం సందర్భంగా 30 రోజుల పాటు ముస్లీం సోదరీ మణులు ఉపవాస దీక్షలలో ఉంటూ అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్ధనలు జరుపుకుంటున్నటువంటి వారికి మాధురి పంక్షన్ హాలులో గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముందుగా పట్టణంలోని పాత సెంటర్‌లోని జామా మసీదులో రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులకు మున్సిపల్ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అనంతరం ముస్లీంలతో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ముస్లీం పెద్దలు షేక్. హుస్సేన్, ఎస్‌కె. రఫీ, మసీదు కమిటీ అధ్యక్షులు ముక్రం హుస్సేన్, అబ్దుల్ వహీద్; జానిమియా, రియాజుద్దీన్, ఫైజుద్దీన్, కౌన్సిలర్‌లు గ్రాండ్ మౌలాలి, షేక్. చాంద్‌పాషా, ముస్లీం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



తల్లాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండల టిడిపి ఆధ్వర్యంలో గురువారం తల్లాడ రింగ్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, దుగ్గినేని వెంకటేశ్వర్లు, సరికొండ శ్రీనివాసరాజు, నున్నా రామారావు, కొమ్మినేని రాము, నారికొండ శ్రీనివాసరావు, కృష్ణార్జున, వాసు, సురేష్, కొమ్మినేని నరసింహారావు, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చీమలపాడు బాధితున్ని పరామర్శించిన జెడ్పీ చైర్మన్



ఇల్లెందు, ప్రభాతవార్త : కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో ఇటీవల నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభ కార్యక్రమంలో బాణాసంచా కారణంగా గుడిసెకు నిప్పంటుకొని గ్యాస్‌సిలెండర్ పేలిన సంఘటనలో గాయపడ్డ ఇందిరానగర్ గ్రామపంచాయతీకి చెందిన బండి రామారావును జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య గురువారం పరామర్శించారు. బండి రామారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంటన స్థానిక సర్పంచి పాయం లలిత, ఎంపీటీసీలు మండల రాము, పూనెం సురేందర్, నాయకులు మడుగు సాంబమూర్తి, కాకటి భార్గవ్, చిల్లా శ్రీనివాసరావు, తాటి బిక్షం, ముక్తి కృష్ణ, రావూరి సతీష్, ఆముదాల ప్రసాద్, గుగులోత్ నాగార్జున, ప్రసన్నకుమార్‌యాదవ్, కుంట రాజు, దుంపటి సాయి పాల్గొన్నారు.

## డీఏవీ స్కూల్‌లో వార్షికోత్సవం

సత్తుపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: సత్తుపల్లిలోని బి. గంగారం గ్రామంలోగల సాయి స్ఫూర్తి డీఏవి స్కూల్‌లో 2023 విద్యాసంవత్సర వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, గెస్ట్ ఆఫ్ హానర్స్‌గా హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ పార్వతిరెడ్డి , సాయిస్ఫూర్తి డి.ఏ.వి చైర్మనన దాసరి ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ జోన్ డి అండ్ డి రీజనల్ ఆఫీసర్ వి.ఎస్.ఎస్.కె శేషాద్రి, సాయిస్ఫూర్తి కళాశాల డైరెక్టర్ సిహెచ్. విజయ్ కుమార్, సాయిస్ఫూర్తి కళాశాల ప్రిన్సిపల్ శేషారత్నకుమారి, గంగారం సర్పంచ్ మంద పాటి శ్రీనివాసరెడ్డి హాజరైయ్యారు. వి.ఎస్.ఎస్.కె శేషాద్రి మాట్లాడుతూ డి.ఏ.వి విద్యా సంస్థల విధానం, సంస్థ ప్రత్యేకతలను గుర్తించి గంగారం వంటి ప్రత్యేక ప్రాంతంల ఈ సంస్థను నెలకొల్పడానికి ప్రోత్సాహన్ని అందించిన సాయిస్ఫూర్తి కళాశాల చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి కృష్ణారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను సృజనాత్మకతను, క్రమశిక్షణ, ప్రభల శక్తిగా తీర్చిదిద్దగల గల విద్యా విధానామని, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ఇప్పటికే పాఠశాలలో అమలులో ఉందని తెలుపుతూ తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ మందపాటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలు టీవీలు, కంప్యూటర్స్, సెల్ ఫోన్‌లకు బాగా అలవాటు పడిపోయారని పిల్లలకు అవసరమైన చోట్ల మాత్రమే స్వేచ్ఛను ఇస్తూ కట్టడి చేయాలని అప్పుడే వారి భవిష్యత్ భావుంటుందని అన్నారు. హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపలన పార్వతి సిబిఎస్ఇ విద్యా విధానం ప్రత్యేకతను వివరించారు.సిబిఎస్ఇ బోర్డు పరీక్షల లో ఉత్తమ ఫలితాలు సాధించిన 10 మరియు 12 విద్యార్థులను అభినందిస్తూ ముఖ్య అతిధులు బహుమతులు ప్రధానం చేశారు. డి.ఎ.వి సి.ఏ.వి వారిచే నిర్వహించబడిన డిఏవి బోర్డు పరీక్షలోల ఉత్తమ ఫలితాలు సాధించిన 8, 11వ తరగతుల విద్యార్థులకు కూడా బహుమతులను ప్రధానం చేశారు.

## నేరాలు-దారుణాలు

### ఈతకు వెళ్ళి విద్యార్థి గల్లంతు



నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త: గువ్వలగూడెం గ్రామం సమీపంలో గల పాడుబడ్డ క్వారీ నందు నీళ్లతో నిండి ఉన్న గుంతలో గురువారం ఈతకు వెళ్ళిన ఎస్‌కే.లాలు అనే విద్యార్థి నీటిలో గల్లంతైనాడు. ముదిగొండ మండలంలోని గోకినేపల్లి గ్రామంకు చెందిన ఎస్‌కే.లాలు (13) అనే విద్యార్థితో పాటు మరోక ముగ్గురు విద్యార్థులు నీళ్ళల్లో ఈత కొట్టేందుకు వెళ్ళారని గ్రామస్తులు చెప్పారు. కాగా, ఈతకు వెళ్లి వారిలో ముగ్గురు బయటకు రాగా, ఎస్‌కే.లాలు అనే విద్యార్థి నీళ్ళల్లో గల్లంతైనాడని వారు చెప్పారు. గల్లంతైన విద్యార్థి ఎస్‌కే.లాలు కోస ం గ్రామస్తులు, బంధువులు నీటిలో గాలింపు చర్యలు చేపట్టారు.

### మాణిక్యమ్మకు చంద్రావతి నివాళి



వైరా, ఏప్రిల్20,ప్రభాతవార్త: వైరా మండల పరిధిలోని గన్నవరం, గోవిందాపురం గ్రామపంచాయతీకి చెందిన శతాధిక వృద్దురాలు మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం తల్లి అయిన మాణిక్యమ్మ(106) అనారోగ్యంతో మృతి చెందిన సమాచారం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ బానోతు చంద్రావతి మాణిక్యమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా 2వ వార్డు సీనియర్ జర్నలిస్టు ఒర్సు శ్రీనివాసరావు తల్లి అయిన తిరుపతమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న చంద్రావతి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాములునాయక్



వైరా, ఏప్రిల్20,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డు నందు గల మసీద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్, ఉపాధ్యక్షులు షేక్ రసూల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మీరాసాహెబ్, ట్రెజరీ షేక్ బాబ్జాని, సెక్రటరీ షేక్ గౌస్, జూనియర్ సెక్రటరీ గౌసిద్దీన్, ట్రెజరర్ షేక్ అబ్దుల్ రెహమాన్, సెక్రటరీ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, వార్డు కౌన్సిలర్‌లు డాక్టర్ కోటయ్య, టీఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కర్నాటి హనుమంతరావు, మరికంటి శివ, మున్సిపాల్ కార్పొరేషన్ షేక్ బీబాసాహెబ్, నందిగామ మనోహర్, దాసరి శ్రీను, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పవిత్ర రంజాన్‌ను ఘనంగా జరుపుకోవాలి

## దవాతె-ఎ ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్, రేగా

**మణుగూరు, రూరల్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మణుగూరు మండల కేంద్రంలోని పివీ కాలని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో గురువారం దవాతె-ఎ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు హాజరయ్యారు. ముందుగా సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొని ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రేగా మాట్లాడుతూ.. ఎంతో పవిత్రంగా నెల రోజులపాటు అన్న, పానీయాలు ముట్టుకోకుండా కఠోర, నియమ నిష్టలతో పవిత్ర రంజాన్ దీక్షలతో అల్లాహ్‌ను ప్రార్ధించడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లీం మైనార్టీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందన్నారు. మణుగూరు మండల కేంద్రం పివీ కాలనీలో కోటి రుపాయల వ్యయంతో శంకుస్థాపన, నిర్మాణ పనులు జరగనున్నాయన్నారు. అదేవిధంగా మణుగూరు సిఎస్‌పి కాటా వద్ద గల సింగరేణి స్టోర్స్ ప్రాంతంలో కబరసా _న్‌కు రూ.53 లక్షలతో అభివృద్ధి పనులు, ఈద్గా వద్ద లైటింగ్ నమాజ్ చేసుకోవడానికి మంచి ఫ్లాట్‌ఫామ్ నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశం నర్సింహరావు, కుర్రి నాగేశ్వర్‌రావు, అధికార ప్రతినిధి అన్వర్, ముస్లీం మత పెద్దలు ఎక్స్‌లెంట్ యూసఫ్, ముస్తాఫా. ఇస్మాయిల్, సిరాజ్, నూరుద్దీన్, మైనార్టీ అధ్యక్షులు హబీబ్, జావిద్‌పాష, రహీంపాష, అహ్మదుల్లా, వాహెద్‌లతో పాటు అశ్వాపురం మణుగూరు మండల ముస్లీం సోదరులు పాల్గొన్నారు.



## ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం

### డా.కుమార స్వామి

**కరకగూడెం, ప్రభాతవార్త:**



పురాతన ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయం చేయవచ్చని ఆయుర్వేద మందులతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యధికారి డాక్టర్ కుమార స్వామి పేర్కొన్నారు. కరకగూడెం మండలం తుమ్మగూడెం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం, అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టి చిట్కాలు పాటిస్తే రోగాలు దరిచేరవని, నిద్ర లేమితో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని సూచించారు, ప్రతి దానికి ఇంగిష్ మందులు వాడటం ద్వారా లివర్, కిడ్నీలాంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని సూచించారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఆయుర్వేదంలో అనేక రుగ్మతులు రూపుమాపిన చరిత్ర ఉందని వారు తెలిపారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో 160 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలి

### సీపీఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు

**కరకగూడెం, ప్రభాతవార్త:**



కరకగూడెం ప్రధాన కూడలిలో ఫుట్ పాత్‌లపై ఆక్రమణల కారణంగా రోడ్ల పై పాదచారులకు, ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కరకగూడెం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కొమరం కాంతారావు అన్నారు. అసలే మూలమలుపు అందులోనే ఇరువైపుల వ్యాపార సముదాయలు అంతా రోడ్లపైనే ఉంటున్నందున ప్రమాదాలు కూడా జరుగుతన్నాయని, ప్రతిరోజు మణుగూరు, వరంగల్ పట్టణాలను అనుసందానం చేస్తూ వందల సంఖ్యలో వాహనాలు వెలుతుంటాయి ఈ ఆక్రమణల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుకుంటున్నారని అధికారులు స్పందించి తక్షణమే ఆక్రమణలను తొలగించాలని డిమండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆద్వర్యంలో కరకగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో చర్ప సత్యనారాయణ, తధితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థికసాయం

**అశ్వాపురం, ఏప్రిల్20, ప్రభాతవార్త.**



మండల కేంద్రంలోని చింతిర్యాల క్రాస్‌రోడ్డులో నివాసంవుం టున్న కంద్రాతి తిరుపతమ్మకు గురువారం గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ 15వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల ఆమె భర్త మృతిచెందగా, మనోవేదనకు గురైన ఆమెకు గౌతమీనగర్‌లోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఫౌండేషన్‌సభ్యులు కె సోమయ్య, ఎం చైతన్య, సీహెచ్ దుర్గారావు నగదు అందజేశారు.

## వీఓఏల సమ్మెకు పెరుగుతున్న రాజకీయపార్టీల మద్దతు

**అశ్వాపురం, ఏప్రిల్20, ప్రభాతవార్త.**



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం వీఓఏలు చేస్తున్న సమ్మెకు రాజకీయ పార్టీల మద్దతు పెరుగుతోంది. గురువారం నాల్గవరోజు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తుళ్ళూరి ప్రకాష్, అశ్వాపురం ఎంపీటీసీ తుళ్ళూరి గంగాభవాని వీఓఏల దీక్షాశిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా తుళ్ళూరి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు, ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలిపే పరిస్థితి ఏర్పడిందని, ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలుచేసి ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితికి దిగజార్చాడని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వీఓఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపీపీ

**అశ్వాపురం, ఏప్రిల్20, ప్రభాతవార్త.**

మిట్టగూడెం, కళ్యాణపురం పంచాయతీలలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను గురువారం ఎంపీపీ ముత్తినేని సుజాత పరిశీలించారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి కూలీలకు పనిప్రదేశంలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిట్టగూడెం సర్పంచ్ పర్శిక రాజమ్మ, ఎంపీడీఓ వరప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, పంచాయతీ సెక్రటరీలు ప్రవీణ్, నర్సయ్య పాల్గొన్నారు.



## ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్

**రాయపర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ పండుగ అని తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్ఐ బండారి రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అలంగిర్ మసీద్‌లో రాయపర్తి ముస్లిం వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో 60 మంది నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవారాధన, ఆధ్యాత్మిక చింతన రంజాన్ మాసానాకి ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. ఉపవాస దీక్షలు ప్రార్ధనలు సోదరా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు పేద వారికి సాయం చేసే గుణాన్ని లవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రమోహన్, ముస్లిం వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులు అంజద్‌ఖాన్, సెక్రటరీ ఉమర్, సభ్యులు ఎండి. నయీం, అక్బర్, అలాషేరిఫ్, ఫెరోజ్‌ఖాన్, ఫాయజ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి కలిసిన వడ్డెర కులస్తులు

**రాయపర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

రాయపర్తి మండలం తీర్మాలాయపల్లి గ్రామానికి చెందిన వడ్డెర కులస్తులు గురువారం పాలకుర్తి క్యాంపు కార్యాయలంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి తమకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిదులు కావాలని అడుగగా తక్షణమే స్పందించి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, సర్పంచ్ గజావెల్లి అనంతప్రసాద్, పిఎసిఎస్ డైరెక్టర్ యాదగిరి వడ్డెర కులస్తులు గుర్రం అశోక్, గుర్రం రమేషన, గుర్రం కుమార్, గుర్రం చంద్రయ్య, గుర్రం నాగయ్య, గుర్రం ఎల్లయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

మండలంలోని కొత్తూరు బంధన్‌పల్లి, ఏకేతండా సూర్యతండా గ్రామాల పరిధిలో ఈ నెల 24న జరిగే పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పట్టను సభాస్థలాన్ని ఆయా గ్రామాల ముఖ్య నాయకులతో కలిసి గురువారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతుబందు జిల్లా డైరెక్టర్ మందటి సుదర్శన్‌రెడ్డి, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, కొత్తూరు సర్పంచ్ కందికట్ల స్వామి, ఆర్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. ఉస్మాన్, ఇంచార్జిలు సంకినేని ఎల్లస్వామి, కిరణ్, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాలోతు వసుంధర, పిఎసిఎస్ డైరెక్టర్ హలావత్ సోమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదినవేడుకలు



**మధిర,ఏప్రిల్20ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జన్మదినవేడుకలను గురువారం మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం పాల్గొని కేక్‌కట్‌చేసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వాసిరెడ్డి మాట్లాడుతూ తెలుగుప్రజల కీర్తిని ప్రపంచం నలుదిశలా వ్యాప్తిచేసిన అనేక ప్రజాసంక్షేమపథకాలను అమలుచేసిన అన్న ఎన్టీఆర్ ఆశయాలను ముందుకుతీసుకువెళ్తూ ప్రపంచంలోనే ఉమ్మడిరాష్ట్రంకు చంద్రబాబునాయుడు పేరుతీసుకువచ్చారన్నారు. సుధీర్ఘరాజకీయ అనుభవంతో ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకునిగా ప్రజాసమస్యలపై దృష్టిసారించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈకార్యక్రమంలో బాగంగా మున్సిపాలిటీ కౌన్సిలర్ వీరమాచినేని నాగసులోచన జన్మదిన వేడుకలను కూడా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు వంగాలరామకోటి, చెరుకూరి కృష్ణారావు, వేమూరిసునీల్, గద్దరమేష్, కౌన్సిలర్‌లు వీరమాచినేని నాగసులోచన, పగిడిపల్లివిజయమ్మ, వంకాయలపాటి నాగేశ్వరరావు, దేవబత్తినివెంకట్, గద్దం మల్లిఖార్జునరావు, వీరమాచినేని అశోక్, చావా రాము, చలపతిరావు, రాయప్ప,చెన్నం స్వామి, ఈశ్వరరావు, పుట్టభాస్కర్‌రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవాలు



**మధిర,ఏప్రిల్20ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని వైద్యసేవలతో పాటు అనుభవజ్ఞులైన వైద్యులు,సిబ్బంది ఉండడం వలన గర్భినీలు సుఖప్రసవాలు చేయడం జరుగుతున్నదని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని దెందుకూరు వైద్యాధికారి పృధ్వి కోరారు. పిహెచ్‌సి పరిధిలో రెండురోజుల వ్యవధిలో మూడు కాన్పులను చేయడం జరిగిందని, తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రతి పిహెచ్‌సి సెంటర్‌లలో కాన్పులు నిర్వహించేందుకు గాను శిక్షణతో కూడిన స్టాఫ్‌నర్సులు రజిని, అనేష,సృజన,ఎల్‌టి నరేంద్ర అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అత్యవసరమైతే మధిర సిహెచ్‌సికి, ఖమ్మంలోని ప్రధాన వైద్యశాలకు పంపి తల్లిబిడ్డ క్షేమంగా ఉండేవిధంగా కాన్పుల నిర్వహణ ప్రక్రియ అందుబాటులో ఉందన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులను నిర్వహించుకునే వారికి కెసిఆర్‌కిట్‌లతో పాటు ప్రోత్సాహకనగదును అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాతాశిశు నోడల్‌పర్సన్ బి.కౌసల్య, గోలిరమాదేవి, గోవింద్,సుబ్బలక్ష్మి, భారతి, వై.లక్ష్మి,రాజేశ్వరి, అరుణ,ఆశావర్కర్‌లు విజయమ్మ,అంజూకళ్యాణి, ఫార్మసిస్టు వినీలా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను సత్తుపల్లి పట్టణంలో గురువారం ఆ పార్టీ నేతలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని బోష్ బొమ్మ సెంటర్‌లో పట్టణ కన్వీనర్ బొంతు శ్రీనివాస్, ఆ పార్టీ నాయకులు ముప్పటి శ్యామ్ సుధాకర్, మోరంపూడి రవిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో సంవత్సరాల పాటు పరిపాలన కొనసాగించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడి సేవలను దేశం నేతలు బొంతు శ్రీనివాస్, శ్యామ్ సుధాకర్, రవిలు కొనియాడారు. వేంసూరు మండల పరిధిలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో మాజీ సిఎం చంద్రబాబు నాయకుడు జన్మదినం సందర్భంగా ఆ పార్టీ నాయకులు బొంతు భాస్కర్‌రావు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం హాస్పిటల్‌లలోని రోగులకు పండ్లు, రొట్టెలను ఈ సందర్భంగా భాస్కర్‌రావు అందజేశారు. సత్తుపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోటా సత్యనారాయణ, పాకాలపాటి సీతారాములు, బండారుపల్లి రాజేష్, కంచర్ల వెంకటేశ్వర్లు, ఎస్‌కె. ఖాదర్‌వళీ, ఎం .నాని తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరా ఆధారంతో ట్రాక్టర్ దొంగలు అరెస్ట్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎఫ్రిల్ 20:**

సిసి కెమెరా ఆధారంతో ట్రాక్టర్ దొంగను అరెస్టు చేసినట్లు కాజీపేట ఎసిపి పి.శ్రీనివాస్ గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. కోతుల నడుమ గ్రామానికి చెందిన కోడి ముంజుల మహేష్ గద 20రోజుల క్రితం మండలంలోని తిరుపతి బాలాజీ గ్రానైట్ కంపెనీలో పని ముగించుకుని వెళ్లున్న క్రమంలో అక్కడే పార్క్ చేసిన ట్రాక్టర్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. వారి పిర్యాదును స్టేషన్ ఎస్సై జె.పరమేశ్వర్ కేసు నమోదు చేసుకుని సిసి పుటేజ్, సెల్ ఫోన్ నెట్ వర్క్ ఆధారంగా నిందితులు కరీంనగర్ జిల్లా బావుపేట గ్రామానికి చెందిన శంకర్ సింగ్ రాథోడ్, దొంగతనానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని అరెస్టే చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. రెండవ నిందితుడు రాకేశ్ పరారీలో ఉన్నాడని త్వరలో పట్టుకుంటామని ఈ సంధర్భంగా ఎసిపి తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై జె.పరమేశ్, ఇతర సిబ్బందిని ఎసిపి అభినందించారు. ఈ సమావేశంలో భీమదేవరపల్లి ఎస్సై మహెందర్, కానిస్టేబుల్ వెంకన్న, సమ్మయ్య తదితరుల ఉన్నారు.

### స్థలాల క్రమబద్దీకరణకు ధరఖాస్తు చేసుకోవాలి

ఎల్కతుర్తి : ప్రభుత్వ భూముల్లో ఇల్లు కట్టుకున్న ప్రజలు 58,59జీవో కింద క్రమబద్ధీకరణ కోసం మీసేవా కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకోవాలని తహశీల్దారు అన్నారు. 2020జూన్ 2కు ముందు ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారు మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులని స్పష్టం చేశారు.




## అగ్నితో చెలగాటాలడవద్దు

### -విద్యార్థులకు ప్రమాదాల నివారణపై అవగాహన



**మధిర,ఏప్రిల్20ప్రభాతవార్త**

అగ్నితో ఆటలాడడం వంటి చర్యలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మధిర అగ్నిమాపక కేంద్ర అధికారి యర్రగుంటవెంటేశ్వరరావు సూచించారు. గురువారం మండల పరిధిలోని మడుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు అగ్నిమాపకయంత్రం-ప్రమాదాల నిర్మూలనలో యంత్రాంగం పని, ప్రమాదాలు జరిగినప్పుడు చేపట్టవలసిన తక్షణ పనులను ఈసందర్భంగా విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు సిబ్బంది చేసి చూపించారు. గృహాల్లో గ్యాస్‌సిలిండర్‌ల లీకేజీలు, మంటలు, వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగేందుకు ఉపకరించే పరిస్థితులు వివరించారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే మనం స్పందించి చేపట్టే చర్యలతో భారీ ప్రమాదాలను ప్రాణనష్టాలను నివారించవచ్చునని తెలిపారు. ఇలా ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడం ద్వారా తమ సేవలను పొందవచ్చునని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం కె.పద్మావతి, ఉపాధ్యాయులు బూసాకోటేశ్వరరావు,ఫైర్ సిబ్బంది అనంతరామిరెడ్డి, బి.నాగేశ్వరరావు, కె.చెన్నారావు,టి.మోహన్,లతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీతగా ఉన్న అగ్నిమాపకఅధికారి వై.వెంకటేశ్వరరావును పాఠశాల హెచ్‌ఎం,ఉపాధ్యాయులు సన్మానించారు.

## నేడు మధిరలో 'పొంగులేటి' ఇఫ్తార్ విందు

**మధిర,ఏప్రిల్20ప్రభాతవార్త**

మాజీ ఎంపి పొంగులేటిశ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మధిరలోని రెడ్డిగార్డెన్స్ కళ్యాణమండపంలో నియోజకవర్గం పరిధిలోని ముస్లీం సోదరులకు పవిత్ర రంజాన్ ఉపవాసాలను పురష్కరించుకుని ఇఫ్తార్ విందును ఇవ్వనున్నట్లు ఆయన అనుచరవర్గం సీనియర్ నాయకులు డా.కోటరాంబాబు, యన్నంకోటేశ్వరరావు, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.





గురువారం గంగారం డి.ఏ.వి పాఠశాల వార్షికోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు




## ప్రజలకు కంటిచూపు ప్రసాదిస్తున్న మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్

*పాల్వంచ టౌన్, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:*



సకలేంద్రియానాం నయనం ప్రధానం... అన్ని ఇంద్రియాల్లో కెల్లా కళ్లు ప్రధానం అని, ఆ కళ్లకు చూపుల్లో ఇబ్బందులు లేకుండా కంటి వెలుగును ప్రసాదిస్తున్న మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాల్వంచ పట్టణంలోని వనమా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్రాన్ని వ్యాధి రహితంగా చేయడమే కేసీఆర్ లక్ష్యం అని, శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి మందులు, కళ్లజోల్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. ఎంతటి కంటి సేమస్య ఉన్నా నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యాన్ని ఎలాంటి కర్చు లేకుండా అందించడమే కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రాజశేఖర్, పీఎంవో క్రాంతికుమార్, డీఈవో మధు, హెచ్ఎం తేజ, పెద్దమ్మగుడి డైరెక్టర్ ఎస్వీఆర్కే ఆచారునయలు, మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కర్‌రావు, ఆత్మకమిటీ డైరెక్టర్ కాల్వ ప్రకాశరావు, బీఆర్ఎస్ నాయకలు పాల్గొన్నారు.




## వీవోఏల శ్రమ దోచుకుంటున్న ప్రభుత్వం

### - కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

*జూలూరుపాడు, ఏప్రిలన 20 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ దీపికలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జూలూరుపాడు మండల కేంద్రంలో వీవోఏలు సమ్మె చేయడం జరిగింది. ఈసమ్మెను సీఐటీయూ మండల నాయకులు యాసా నరేష్ ప్రారంభించారు. అనంతరం యాసా నరేష్ మాట్లాడుతూ... తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని, ఈ సమ్మె చేయడానికి ప్రభుత్వమే కారణమన్నారు. ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చినా టోకెన్ సమ్మెలో చేసినప్పటికీ ఏ మాత్రం స్పందించడం లేదని, వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని, వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. సీఐటీయూ సీనియర్ నాయకులు రాందాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్‌లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉమా, లక్ష్మి, దుర్గారావు, కోటేశ్వరి, మీనాకుమారి, నాగేశ్వరరావు, సత్యవతి, లక్ష్మి, బేగం, అశోక్, త్రివేణి, శాంతమ్మ పాల్గొన్నారు.

# పొంగులేటి వెంటే మేమంతా....

*ములకలపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండల కేంద్రంలో పొంగులేటి జారె క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పొంగులేటి అభిమానులు మాట్లాడుతూ పొంగులేటిని భారాసా బహిష్కరణను తీవ్రంగా ఖండించారు. ఆయనకు మద్ధతుగా అన్ని పంచాయతీల నుంచి భారీగా తరలివచ్చిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు రాజీనామాను ఏకగ్రీవంగా ప్రకటించారు. వారు మాట్లాడుతూ అన్నివేళలా పొంగులేటికి మద్ధతుగా ఉంటామని పొంగులేటి తమ నాయకుడని, ఉభయజిల్లాలను నడిపే భవిష్యత్ నాయకుడన్నారు. బారాసా మద్ధతు దారులు, నాయకులు పాతగంగారం సర్పంచ్ వాడే లక్ష్మి, ములకలపల్లి భారాస ప్రధాన కార్యదర్శి శెనగపాటి అంజి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు నాగళ్ల వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, సీనియర్ నాయకులు తన్నీరు నాగయ్య, మేకల వెంకన్న, అనుమాల నర్సింహారావు, గాదె తిరుపతిరెడ్డి, శేషామతం వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ భూక్యా పత్తిలాల్, మాజీ ఎంపీటీసీ జుబ్బూరి అక్కులుతో పాటు 200 మంది క్రియాశీల కార్యకర్తలు రాజీనామాను ప్రకటించినట్లు జారె తెలిపారు.

## ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలి

### -సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డిమాండ్

*ములకలపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :*




మండల కేంద్రంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వరకు నాయకులు ప్రదర్శనగా వెళ్లి అక్కడ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రం తహశీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటి స్థలాలు లేని వారికి ఇళ్లు నిర్మించాలని, స్థలాలు ఉన్న వారికి రూ.10లక్షలు ఇచ్చి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రభుత్వాలు ఆలోచించి నిరుపేదలకు సొంత గూడు కలను నెరవేర్చాలని నినాదాలు చేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి అక్కడ ధర్నా చేసి సమస్యలతో కూడిన వినతిపత్రాలను అధికారులకు అందజేశారు. పార్టీ కోరిన విధంగా సమస్య పరిష్కరించకపోతే మున్ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ, ఎంపీటీసీలు నూపా సరోజిని, మడకం విజయ, రాచన్నగూడెం సర్పంచ్ కొర్సా గణపతి, ఉపసర్పంచ్ వగ్గెల వెంకటేష్, మండల నాయకులు ఎర్రగొర్ల రామారావు, పద్దం లక్ష్మణరావు, వెంకటేశ్వర్లు, ఒరుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల ఫాస్టర్ ఫెలోషిప్

*ములకలపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :*



ములకల పల్లి మండలంలో క్రైస్తవులకు కమ్యూనిటీ హాల్ కోసం స్థలం మంజూరు చేయాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు ను తాటిసుబ్బన్నగూడెంలోని నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈ సమస్యను ఆయనకు వివరించి కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సమస్యకు స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్‌కు లెటర్‌ప్యాడ్‌పై రిక్వెస్ట్ లెటర్ రాసి ఇచ్చారు. అనంతరం మండల ఫాస్టర్ ఫెలోషిప్ బాధ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు మనసే, సహ అధ్యక్షులు షాలేము, కార్యదర్శి ఏసురాజు, కోశాధికారి జ్యోతికుమార్, మాజీ అధ్యక్షులు ఏసుదాసు, శ్రీనుపాల్, కమిటీ సభ్యులు ఏలియాజర్, రాజేష్, ప్రేమదాస్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంద్రవెల్లి అమరుల సభ...నివాళులర్పించిన ఆదివాసీలు

*ములకలపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :*



ఇందవ్రెల్లి నెత్తిటి జ్ఞాపకానికి 42 ఏళ్లు నిండిన సందర్భంగా ఆ ఘటనలో మృతిచెందిన ఆదివాసీ అమరులకు గురువారం ఘనంగా నివాళులర్పించారు. సోయంగుంగులుగూడెంలో ఏర్పాటు చేసిన అమరవీరుల సభలో , ఆదివాసీ 9తెగల సమన్వయకర్త సోయం కన్నారాజు, ఏఈడబ్ల్యు సీఏ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు బాలకృష్ణలు మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ నినాదంతో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ బిడ్డలను 1981లో అప్పటి ప్రభుత్వం పాశవికంగా కాల్చిచంపిందని, ఆ ఘటనలో 100 మంది ఆదివాసీలు చనిపోయారన్నారు. 42 ఏళ్లు కావస్తున్నా ఆ డిమాండ్లతో పాటు ఆదివాసీల మనుగడ కోసం అనేక డిమాండ్లు చేరాయన్నారు. ఆదివాసీల మనుగడ అడవితో ముడిపడి ఉందని, అడవిపై హక్కులు ముమ్మాటికీ ఆదివాసీలవేనన్నారు. తక్షణమే ఏజెన్సీలో ప్రభుత్వ భూములను గుర్తించాలని, ఓపెన్‌కాస్ట్ నిలిపివేయాలని, ఏజెన్సీలో 100 ఉద్యోగాలు ఆదివాసీలతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడకం శ్రీను, ఏడీఈ ఏఈడబ్ల్యు సీఏ కోటేశ్వరరావు, వర్సా లక్ష్మయ్య, గానిబోయిన చింపిరయ్య, పాలెబోయిన వెంకటేశ్వర్లు, ముక్తేశ్వరప్ప, సోయం సత్యనారాయణ, కోంద్రు సుధారాణి, సోయం చిన్నారి, సోడియం వెంకటేశ్వరరావు, పద్దం ప్రభాకర్, కోంద్రు పద్మ, ఊకే పెద్దమ్మాయి తదితరులు పాల్గొన్నారు.

## చాతకొండలో ఇఫ్తార్ విందు

*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:*

మండలంలోని చాతకొండ పంచాయతీలో రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లీం సోదరులకు పంచాయతీ సర్పంచ్ బదావత్ అనూష ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏరఆనపటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరిత, సభ్యులు మందా కమలయ్య, సూరబాక వెంకటేశ్వర్లు, రాజ్ కిరణ్, ముస్లీం సోదరులు అప్షర్, హాసన్, మోల్‌సాబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సమ్మర్ క్యాంప్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:

గురువారం ఐడీవోసీలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సాంఘిక సంక్షేమశాఖ సమ్మర్ క్యాంప్ స్పార్క్ లెస్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 51 సెంటర్లలో స్పార్కిల్స్ సమ్మర్ కానయంపులు నిర్వహిస్తున్నారని అన్నారు. మణుగూరు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జేసీలో జరిగే ఈ సమ్మర్ క్యాంపులో యాంకరింగ్ అండ్ పబ్లిక్ స్పీకింగ్, సాంస్క్రిట్ లాంగ్వేజ్, థియేటర్ ఆర్ట్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విభాగాల్లో నిపుణులైన అధ్యాపకులతో



బోధన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ గురుకుల ఆర్సీవో ప్రత్యూష, మణుగూరు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కీసర నాగేశ్వరరావు, అధ్యాపకులు పుల్లారావు, వీర కుమార్ పాల్గొన్నారు.




## రంజాన్ కానుకలు పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ పాఠశాలలో ఇండియన్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ కానుకలను గురువారం పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాసీం, జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టిమల్ల బ్రహ్మాచారి, నసీం పాషా, హెచ్ఎం జ్యోతిరాణి, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, టీచర్లు శౌరి ఇన్నయ్య, సరస్వతి, పేరెంట్ టీచర్ కల్యాణి పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి ఎయిర్‌కూలర్ వితరణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:



కొత్తగూడెంలో 50 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న కారణంగా ఎండలు మదుతున్నాయి. దీంతో జిల్లా గ్రంథాలయానికి 250 మందికి పైగా పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులు ఎండ వేడిమికి మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గమనించిన జిల్లా గ్రంథాలయం గ్రంథ పాలకురాలు మణిమ్మదుల తన తండ్రి అయిన రుద్రంపూర్ హైస్కూల్ రిటైర్డ్ హెచ్ఎం గుమ్మడి జాన్‌కు తెలపడంతో ఆయన స్పందించారు. వెంటనే రూ.4500 విలువ చేసే ఎయిర్ కూలర్‌ను కొనుగోలు చేసి అందించారు. తన తండ్రి రాలేని స్థితిలో ఉండటంతో ఆమె చేతుల మీదుగా గ్రంథాలయానికి ఈ కూలర్‌ను అందించారు. గ్రంథాలయం తరపున పాఠకులు, సిబ్బంది గుమ్మడి జాన్ ధాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రహదారికి అడ్డంగా ఉన్న చెట్టును తొలగించిన దారబోయిన

ములకలపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :



మండల పరిధిలోని పాత గంగారం పంచాయతీలో దమ్మపేట ఆర్అండ్‌బీ రోడ్డు గండి ముత్యాలమ్మ ఆలయం దగ్గరలో అడవిలో హఠాత్తుగా ఒక పెద్ద చెట్టు విరిగి పడింది. పెద్ద వాహనాల రాకపోకలు దీంతో గంట వరకు ఆగిపోయాయి. అటుగా వస్తున్న కాంగ్రెస్ యువ నాయకుడు దారబోయిన రమేష్ వెంటనే స్పందించి కొంత దారి ఏర్పాటు చేసి సర్పంచ్‌కు విషయం తెలిపారు. చెట్టును తొలగించి రాకపోకలు సాగేలా చేసి మానవత్వం చాటుకున్నారు.

## సీఈఆర్ క్లబ్ సభ్యులకు గిఫ్టులు పంపిణీ

కొత్తగూడెం, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ సీఈఆర్ క్లబ్‌లో సభ్యులుగా ఉన్న పీవీకే 5 గని ఉద్యోగులకు గురువారం గిఫ్టులు అందించారు. గని మేనేజర్ పాలదుగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, సీఈఆర్ క్లబ్ డైరెక్టర్ గౌస్, పిట్ సెక్రటరీ చిలక రాజయ్యలు పాల్గొని ఏ రిలే కార్మికులకు ఈ గిఫ్టులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నర్సింగరావు, కవిరాజు, పొగాకు శ్రీనివాస్, చంద్రమౌళి, రఘు, శ్రీవర్ధన్‌రెడ్డి, శంకర్‌లు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

జూలూరుపాడు, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:

మండలంలోని నర్సాపురం రైతువేదికలో గురువారం ఆయిల్‌పామ్ సాగుపై రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తగూడెం ఏడీఏ కరుణశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఆయిల్‌పామ్ రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, దాన్ని రైతులు సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు. ఆయిల్‌ఫామ్ పంటకు మంచి దిగుబడి వస్తుందని, అంతర పంటగా మినుము, పెసర, వేరుశనగ లాంటి పంటలు వేసుకుంటే అదనపు ఆదాయం కూడా వస్తుందని అన్నారు. ఎకరానికి 57 మొక్కలు, మొక్కకి రూ.20 డీడీ తీయాలని, పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబర్‌తో మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఏవో రఘుదీపిక, కొమ్ముగూడెం సర్పంచ్ శాంతిలాల్, ఉపసర్పంచ్ కిషన్, ఏఈవో గోపి కృష్ణ, లావణ్య, గౌస్, రైతులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:

పాల్వంచలోని శ్రీచైతన్య పాఠశాలలో గురువారం ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.... విద్యార్థులందరూ కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, మంచి విజయాలను సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు, ధృవ పత్రాలు అందించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ డీన్ నాగేశ్వరరావు, ప్రైమరీ ఇంచార్జి వర్షిని, ప్రీ ప్రైమరీ ఇంచార్జి శిరీష, సీ ఇంచార్జ నరేష్‌లు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు,

# డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు రూ.5 లక్షలు కేటాయించాలి

- సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ధర్నా

జూలూరుపాడు, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్‌రూం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇచ్చి 14 రకాల సరుకులు ఇవ్వాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ప్రజాపంథా ఆధ్వర్యంలో జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బానోత్ ధర్మా మాట్లాడుతూ... చౌక




దుకాణాల్లో రేషన్ కారునడ ఉన్న ప్రతీ పేదవాడికి 14 రకాల సరుకులు ఇవ్వాలని, అర్హులైన పేద వాళ్లందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, డబుల్‌బెడ్‌రూం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాలను తుంగలో తొక్కి నేడు ఒకరికొకరు పోటీపడి విద్యుత్ ఛార్జీలు పెట్రోల్ డీజిల్ ఛార్జీలు నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదలపై వినలేని భారాన్ని మోపారని, పైగా ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్నారని, ఈ విమర్శలు ప్రజలను మోసం చేయడానికేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల వీరభద్రం, మండ రాజుల కృష్ణయ్య, కంగల వెంకటమ్మ, పుణ్యం వసంత, కల్లీ అనసూర్య, బానోత్ ఈరు, తోటకూరి నరేష్, ఎం.రాజశేఖర్, తెల్లం రాజేష్‌లు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియాదే ప్రధాన పాత్ర

## -డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

భద్రాచలం ప్రభాతవార్త:

హైదరాబాదులోని సీతాఫల్ మండిల్‌లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ముత్యాల తలంబ్రాలను అందజేశారు. ప్రత్యేకించి ముత్యాలను అందజేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీడియానే ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలను మరచి పోలేనివన్నారు. ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ అనిల్‌రెడ్డి సేవలను ప్రశంసిస్తూ శాలువాతో సన్మానించారు. ఆపదలో ఉన్న తోటి జర్నలిస్టులను అక్కున చేర్చుకుని వారి సమస్యలను తీర్చడంలో అనిల్ రెడ్డి ముందుంటాడని ఈ సందర్భంగా గుర్తుచేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై చేపట్టే ఉద్యమల్లోనూ అనిల్ రెడ్డి తనదైన శైలిలో ప్రధాన పాత్ర పోషించి అందరి మన్ననలు పొందాడనానరు. స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా ఉన్న తనకి డిస్ట్రిక్ అక్రిడేషన్ మెంబరుతో పాటు రాష్ట్ర కార్యదర్శిగా పదవి బాధ్యతలు కొద్ది కాలంలోనే తీసుకోగా ఇటీవలే ములుగు జిల్లా ఇంచార్జిగా నియమితులవ్వడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు, కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, పినపాక నియోజకవర్గ అధ్యక్షులు వెలమ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 25న జరిగే పంటల కౌలు వేలంపాటలో పాల్గొనండి

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం ప్రభాతవార్త:

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం చెందిన హెచ్ఎంటీసీ నర్సరీ గరిమెళ్ల పాడు, ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ, మంచుపల్లి మండలం భద్రాద్రికొత్తగూడెం జిల్లా నందు మామిడి తోట 882 చెట్లు, సపోటా, కొబ్బరి, నిమ్మ చెట్లను ఒక పంట కాలానికి కౌలుకు ఇవ్వడానికి నిర్ణయించడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ ప్రోటూ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగ వారు రూ.23వేలు కట్టి ఐటీడీఏ భద్రాచలం నందు ఈనెల 25వ తారీకు దయం 11 గంటలకు రిజిస్టర్ చేసుకోవాలని, రుసుము కట్టినవారు ఈనెల 25 ఉదయం 11 గంటలకు జరువు వేలంపాటకు హాజరుకావాలని అన్నారు. వేలంపాట దక్కని వారికి రూ.20వేలు మాత్రమే తిరిగి చెల్లించబడుతుందని రూ.3వేలు చెల్లించవలసి ఉంటుందని అన్నారు. కావున సంబంధిత కమిటీ సభ్యులు ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ భద్రాచలం సూచనలు మేరకు ఈనెల 25న ఉదయం 11 గంటలకు భద్రాచం నందు వేలంపాటలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

# రంజాన్ కానుకలను అందజేసిన ఎమ్మెల్యే పొదెం

భద్రాచలం ప్రభాతవార్త:



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతులమీదుగా రంజాన్ కానుకలను నిరుపేదలైన ముస్లిం కుటుంబాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, ఆర్ఐ బిక్కులాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సరేళ్ళ నరేష్, సరేళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ముస్లిం సంఘ పెద్దలు రఫీ, ముస్లింలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయినాధుని మందిరంలో ప్రత్యేకపూజలు, అన్నదానం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీ సాయిబాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబాకు అభిషేకం జరిపి నూతన వస్త్రాలు స్వర్ణ ఆభరణాలు అలంకరింప చేశారు. హారతి అష్టోత్తర నామార్చన జరిపారు. చవ్వాకుల కృష్ణమూర్తి చంద్రావతి జ్ఞాపకార్థం వారి మనుమళ్ల ఆనంద కృష్ణ, నాగ సంతోష్, చంద్రశేఖర్ గురువారం అన్నదానం కార్యక్రమానికి రూ.21వేలు ఆలయ కోశాధికారి కుంచాల రమేష్‌కు అందించారు. అన్నదానంలో వెయ్యి మంది పేదలు, భక్తులు పాల్గొన్నారని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# టీడీపీ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కెల్ల వేణు, రాధకృష్ణ, నరసింహ, భాస్కర్, అర్జున్, శ్యాంప్రసాద్, లక్ష్మయ్య, గోపయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం ప్రభాతవార్త:



2023-24 విద్యా సంవత్సరంనకు గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్, హైదరాబాదు నందు ఒకటవ తరగతిలో డే బోర్డరుగా ప్రవేశమునకు భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని అర్హులైన గిరిజన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థులు నిర్ణీత దరఖాస్తు నమూనాపై అన్ని వివరములు పూరించి ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అతికించి నిబంధనలలో పేర్కొన్న విధముగా ధ్రువపత్రములు జత పరచవలె, విద్యార్థి 1.1.2017 గాని తర్వాత అనగా 31.12.2017లోపు జన్మించిన వారై ఉండాలని, ఈ జనన ధ్రువీకరణ పత్రము సంబంధిత మండల రెవెన్యూ అధికారి లేదా మున్సిపాలిటీ నుండి పొందాలని, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000, పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షలు లోప కలిగి ఉండి సంబంధిత మండల రెవెన్యూ అధికారుల నుండి పొందాలని, కులము, నివాస ధ్రువీకరణ పత్రములు సంబంధిత మండల రెవెన్యూ అధికారుల నుండి పొందాలని ఆయన అన్నారు. ఈ ప్రవేశమునకు ఎంపిక లాటరీ పద్ధతిలో జరుగునని పైన చూపిన నిబంధనలకు అర్హులైన విద్యార్థులు ఈనెల 29న సాయంత్రం 5 గంటలలోపు వారి దరఖాస్తులను ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయము, ఐటీడీఏ భద్రాచలం నందు సమర్పించాలని, లాటరీ నిర్వహణం తేదీ 02 మే 2023 సాయంత్రం 5 గంటలకు ఐటీడీఏ కార్యాలయం భద్రాచం నందు నిర్వహించబడునని, కావున అభ్యర్థుఉల దరఖాస్తుకు పైన తెలిపిన అన్ని ధ్రువ పత్రములు జిరాక్స్ కాపీలు జతపరచాలని ఆయన అన్నారు.

# బీజేపీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ములిశెట్టి నిఖిల్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ములిశెట్టి నిఖిల్ నియమితులయ్యారు. ఈ మేరకు యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సేనాపతి మురళి, కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్ కుమార్ చేతులమీదుగా గురువారం కొత్తగూడెంలోని పార్టీ కార్యాలయం వద్ద నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ .. నాకు ఈ పదవి వచ్చుటకు సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షులు కోనేరు చిన్ని, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సేనాపతి మురళి కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, భద్రాచలం మండల బిజేపీ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు. 2014లో ఏబీవీపీ నగర కార్యదర్శిగా, 2015లో పంజాబ్‌లో జరిగిన ఏబీవీపీ జాతీయ మహాసభల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగిందని, ఇలా అనేక పదవులను అలంకరించి నేడు యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి రావడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో, భద్రాచలం నియోజకవర్గంలో యువ మోర్చా బలోపేతానికి పనిచేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజేపీ అని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు శ్రమ ఒడిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, యువ మోర్చా సీనియర్ నాయకులు నడికోట సాయికిషోర్, ఏబీవీపీ భద్రాచలం నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు మణికంఠ, ముత్యాల నిఖిల్, ఓ.సాయి, ఫణి, గిరీష్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం

సారపాక, ప్రభాతవార్త :



ఐటీసీ అనుబంధ సంస్థ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో సారపాక గ్రామానికి చెందిన ఏ.శ్రీనివాస్ అనే క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏ.శ్రీనివాసరావు గత కొంతకాలంగా టంగ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రోటరీ అధ్యక్షులు టి.సూర్యభాస్కరరావు రోటరీ తరుపున రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి డా.విజయ్‌కుమార్, రవికుమార్, ఎస్.సత్యనారాయణ, మరదన శ్రీనివాస్, సాయిరాం, ఐటీసీ గుత్తేదారులు సత్యనారాయణ పాల్గొన్నారు.

# ప్రజాస్వామిక లౌకిక శక్తులు ఏకం కావాలి

**- బీజేపీని గద్దె దింపే వరకు విశ్రమించేదే లేదు**

**- బీజేపీని సాగనంపేందుకు బీఆర్ఎస్‌తో దోస్తీ**

**- సీపీఐ ప్రజా పోరుయాత్ర ముగింపు సభలో కూనంనేని**




*కొత్తగూడెం, ఏప్రిలన 20 - ప్రభాతవార్త:* దేశ సమగ్రత, సమైక్యతకు విఘాతం కలిగించే బీజేపీని గద్దె దింపేందుకు ప్రజాస్వామికి లైకిక శక్తులు ఏకం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ నెల 14వ తేదీన భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని చర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభించిన ప్రజాపోరు యాత్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ముగిసింది. గురువారం ఉదయం రుద్రంపూర్ నుంచి బయలేనదరిన ఈ ప్రజాపోరు యాత్ర ర్యాలీ రామవరం, విద్యానగర్, బాబూక్యాంప్, పోస్టాఫీస్ సెంటర్ మీదుగా భజనమందిరం, సూపర్‌బజార్, గణేష్ టెంపుల్ వరకు సాగింది. అనంతరం జరిగిన ముగింపు సభలో కూనంనేని మాట్లాడుతూ... దేఉశంలో అధికార చెలాయిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజలను నయవంచన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశభక్తి పేరుతో అధికారంలోకి వచ్చి స్నేహ ప్రీతిని ప్రదర్శిస్తూ అదాని, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని మండిపడానడరు. మతోన్మాద పేరుతో దేశాన్ని విచ్చిన్నం చేసేందుకు ఆర్ఎస్ఎస్ ఆదేశాలను అనుసరిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, రాముని పేరు జపిసూనత రాక్షస పాలన సాగిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ ఆగడాలకు అడ్డుకట్ట వేయకుంటే దేశం సర్వనాశనం అవుతుందని, అందుకు పొరుగుదేశమైన పాకిస్తానే నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న అన్ని శక్తులను కలుపుకొని బీజేపీని గద్దె దించేంత వరకు విశ్రమించేది లేదన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, గిరిజన, గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇవ్వాలని, జిల్లాలో సాగునీటి వనరుల మరింత కల్పించాలని, అర్హులైన వారందరికీ పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఆత్మీయ సమ్మేళనాలతో ఒరిగేదేమీ లేదని, పూటకో రంగు మార్చే వారితో అభివృద్ధి సాధ్యం కాదన్నారు. ,ధనబలం చూసుకొని జనాలను కొనేవారు వారి గుండెల్లో ఎప్పటికీ స్థానం సంపాదించలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లోజు అయోధ్య, వై.శ్రీనివాసరెడ్డి, బందెల నర్సయ్య, బత్తుల సత్యనారాయణ, కూల్లరి వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, దుర్గారాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, సరెడ్డి పుల్లారెడ్డి, వై.భాస్కర్‌రావు, దమ్మాలపాటి శేషయ్య, జి.వీరస్వామి, వంగా వెంకట్, భూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, జి.నగేష్, జక్కుల రాములు, కొమారి హనసమంతరావు, సోందె కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.




## క్రచ్చేను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ గౌతమ్

*ఖమ్మం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*



ఉద్యోగినుల సౌకర్యార్థం ఐడీఓసీలో ఏర్పాటు చేసిన క్రచ్చే (పిల్లల సంరక్షణ కేంద్రం) ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగినుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్చే కేంద్రంలో చిన్నపిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. క్రచ్చే కేంద్రంలో పిల్లల ఆట వస్తువులు, వారి సంరక్షణకు సిబ్బందిని కేటాయించారని, మహిళా ఉద్యోగినులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలుగకుండా వారి పిల్లలను కార్యాలయానికి రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్చేలో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించవచ్చున్నారు.

## నిరసన దీక్షకు భారీగా తరలిరావాలి

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి పిలుపు**

*పాల్వంచ, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:*



ఇటీవల రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు జరుగుతున్న నష్టానికి నిరసనగా ఈ నెల 24వ తేదీన ఖమ్మంలో జరగబోయే నిరసన దీక్షలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పాల్గొంటారని, జిల్లాలోని నిరుద్యోగ యువత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం పాల్వంచలోని తన నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ ఈ నిరసన దీక్షలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పట్టణ అద్యక్షుడు నూకల రంగారావు, కోడెం వెంకన్న గౌడ్, నరసింహాచారీ, కట్టా సోమయ్య, పైడిపల్లి మనోహర్, బత్తుల వెంకటేశ్వరరావు, చాంద్‌పాషా, పాల్గొన్నారు.

## ఇరువురి మధ్య ఘర్షణ

**కత్తితో వ్యక్తిపై దాడి చేసి గొంతుకోసిన వైనం**

**- 100కు డయల్ చేసిన స్థానికులు**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

*చుంచుపల్లి, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:*

మండలంలోని బాబూక్యాంప్ పంచాయతీలో ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయం సమీపంలో ఇద్దరి వ్యక్తుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బాబూక్యాంప్‌లో ఒకే ప్రాంతంలో నివాసం ఉంటున్న దొంగ ప్రసాద్ (45), గోనె కిరణ్ (32) మధ్య కనకదుర్గ టెంపుల్ సమీపంలో ఇరువురికి మాట మాట పెరిగి అది కాస్తా తీవ్ర ఘర్షణకు దారి తీయడంతో దొంగ ప్రసాద్ తన దగ్గర ఉన్న కార్పెంటర్ రంపం కత్తితో అనూహ్యంగా కిరణ్‌పై దాడి చేసి అతని గొంతుకపై, చేతిపై దాడి చేయగా తీవ్ర రక్తస్రావంతో కిరణ్ పడిపోగా స్థానికులు తీవ్ర భయాందోళనతో 100కు డయల్ చేసి సమాచారం అందించి స్థానికులు రక్తం మడుగులో ఉన్న కిరణ్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రభుత్వ దవాఖానాకు చేరుకొని, బందువులు స్థానికులు తెలిపిన వివరాలను సేకరించి బందువులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఇంద్రవెల్లి అమరులకు నివాళులర్పించిన ఆదివాసీ జేఏసీ నాయకులు

*పాల్వంచ టౌన్, ఏప్రిల్ 20 - ప్రభాతవార్త:*



జిల్లాలోని ములకలపల్లి మండలం సోయంగంగులగూడెంలో ఇంద్రవెల్లి నెత్తుటి జ్ఞాపకానికి 42 ఏళ్లు నిండిన సందర్భంగా ఆ ఘటనలో మృతి చెందిన ఆదివాసీ అమరులకు గురువారం ఘనంగా ఆదివాసీ జేఏసీ నాయకులు నివాళులర్పించారు. సోయంగంగులుగూడెంలో ఏర్పాటు చేసిన అమరవీరుల సభలో సోయం కన్నారాజు ఆదివాసీ 9 తెగల సమన్వయ కర్త, పోడియం బాలరజు ఏఈడబ్ల్యూసీఏ రాష్ట్ర వర్కింగ్ అద్యక్షుడు పాల్గొని మాట్లాడారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో రానయలీ నిర్వహిస్తున్న ఆదివాసీ బిడ్డలను 1981లో అప్పటి ప్రభుత్వం అత్యంత పాశవికంగా కాల్చిచంపిందని, ఆ ఘటనలో వంద మంది ఆదివాసీలు చనిపోయారన్నారు. 42 ఏళ్లు కావస్తున్న ఆ డిమాండ్లతో పాటు ఆదివాసీల మనుగడ కోసం అనేక డిమాండ్లు చేరాయన్నారు. ఆదివాసీల మనుగడ అడవితో ముడిపడిందని, అడవిపై హక్కు ముమ్మాటికి ఆదివాసీలదేనని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆదివాసీ ప్రాంతాలు దోపిడీకి గురవుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మడకం శ్రీను, సనపా కోటేశ్వరరావు, వర్సా లక్ష్మయ్య, గానిబోయిన చింపిరయ్య, పాలెబోయిన వెంకటేశ్వర్లు, ఊకె ముక్తేశ్వరరావు, సోయం సత్యనారాయణ, కోంద్రు సుధారాణి, సోయం చిన్నారి, బాడిశ బిక్షం దొర, చుంచు వెంకట్, కల్తీ పాపయ్య, సడియం రాజేశ్వరరావు, పద్దం ప్రభాకర్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

*ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*




నగరంలోని వీడీవోస్ కాలనీలో గల తెలంగాణ నారాయణ స్కూల్లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు గన్నవరపు చంద్రశేఖర్, లక్కిరెడ్డి చంద్రశేఖర్, కొదుమూరు నాగపవన్‌లు మాట్లాడుతూ.. బాల్యం ప్రతి చిన్నారి జీవితంలో ఎంతో విలువైనదని, దానిని సరైన దారిలో నడిపితే భవిష్యత్తును బంగారుమయం చేయవచ్చున్నారు. చదువును ఇష్టంగా నేర్చుకుంటేనే జీవితంలో దేనినైనా సాధించగలమని, ఆ ఇష్టం చిన్న వయసులోనే కలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వర్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ రేగా శంకుస్థాపనలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:*

నేడు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మణుగూరు మండలంలో పర్యటించి పలు రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారాంభోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత మండలంలోని ముత్యాలమ్మనగర్‌లో ఉదయం 8 గంటలకు బీటీపీఎస్ ఆర్ అండ్ఆర్ కానీ రోడ్డుకు శంకుస్థాపన, 8:30 గంటలకు టీడబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్ బిల్డింగ్‌కు శంకుస్థాపన, రాజీవ్‌గాంధీనగర్‌లో 8:45గంటలకు రోడ్డు శంకుస్థాపన, తిర్లాపురం గ్రామంలో 9గంటలకు హెల్త్‌సబ్‌సెంటర్ ప్రారంభం, కొండాయిగూడెంలో 9:15గంటలకు కమ్యూనిటిహాల్‌కు శంకుస్థాపన, రామానుజవరంలో 9:30 గంటలకు ఆర్అండ్ఆర్ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావులు గురువారం తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయంవంతం చేయాలని వారు కోరారు.

# అనారోగ్య మహిళకు ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లి బంజర గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన పెరుమాళ్ళ రమణ అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా గ్రామస్తులు కొందరూ సహకారంతో ఆమెకు ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం ఉచితంగా అందించడమే కాకుండా రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ, సొసైటీ డైరెక్టర్ బత్తుల రామకొండారెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి, మూల వెంకటరామరెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, మేడం సంజీవరెడ్డి, వేముల సురేష్, శనగ మల్లేశ్వరరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బస్సుపాస్ మేళ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా బూర్గంపహాడ్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎంపీడీవో వివేక్‌రామ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ .. పుట్టుకతో అంగవైకల్యం 50 శాతం కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి, డయాలసిస్ బాధితుడు విద్యార్ధులకు ఉచిత బస్సు పాస్‌ను అందిస్తారని అన్నారు. మండల స్థాయిలోనే కాక ప్రతి పంచాయతీ ప్రతి పంచాయతీలో కూడా సర్పంచ్ ఆధ్వర్యంలో బస్సు పాస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న, ఎంపీడీవో ఎం.వివేక్‌రాం, భద్రాచలం డిపో మేనేజర్ జీ.రామారావు, మారి సిబ్బంది, గ్రామపెద్దలు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన జడ్పీటీసీ సీతమ్మ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండల పరిధిలో దబ్బనూతుల గ్రామంలో ఆ గ్రామ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, స్థానిక సర్పంచ్ సొందే నాగమణి గురువారం ప్రారంభించారు. క్రీడాలు మానసిక ఉల్లసన్ని, స్నేహభావన్ని పెంపొందిస్తాయని, యువత విద్యాతోపాటు క్రీడాల్లో కూడా రాణించాలని వారు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.25,116, ట్రోఫీను ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయంతో, ద్వితీయ బహుమతిని రూ.15,116 ట్రోఫీని డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆర్థిక సహాయంతో అందించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మడకం రామారావు, సోడి తిరుపతిరావు, కొమరం బాలరాజు, నూప సుమిత్ర, కురసం లక్ష్మి, తామ తిరుపతమ్మ, నిర్వహక కమిటీ సభ్యులు తోట రమేష్, రాజు, వెంకటేష్, నారాయణ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# భూ నిర్వాసిత కుటుంబానికి ఏవి ఎస్పీ, ఏఎస్పీ మద్దతు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని సీతానగరం రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 51, 49లో సీతమ్మ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణం ద్వారా భూములను కొల్పోత్తున్న బాధిత ఆదివాసీ రైతులు వాగే చలపతి, కోరం రామశెట్టి, వాగే ఆదమ్మలు చేస్తున్న ఆందోళనకు ఏవీ ఏస్పీ, ఏఏస్పీ నాయకులు సొంది మల్లు దొర , కే.మురళి మద్దతు తెలిపారు. భూములు కొల్పోత్తున రైతులు నిసహాయ స్థితిలో ఉండి నిరాసన ప్రాంతాని గురురం సందర్శించి మద్దతు పలికారు. భూ కోల్పోత్తున్న ఆదివాసీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# వీఓఏల సమ్మెకు వీఎస్పీ మద్దతు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



గత మూడు రోజులుగా సీఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న విఓఏలకు దుమ్ముగూడెం బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు తెలిపింది. లక్ష్మీనగరం గ్రామంలో వీఓఏలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని దుమ్ముగూడెం మండల బెఎస్పీ అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి గురువారం శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విఓఎలతో వెట్టిచాకిరి చెయించి, వారి శ్రమను దోచుకుంటుందని వీఓఏల న్యాయమైన కోరికలను ప్రభుత్వం తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు సొంది వెంకట్రావు, భూపాతి కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సొంత స్థలం ఉన్న వారికి ఇళ్లు మంజూరి చేయాలి

## - సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

అర్హులైన పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.10లక్షల మంజూరు చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ములకపాడు గ్రామం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నేరివేర్చలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాయన్న, వీరభద్రం, బాబురావు, రామిశెట్టి నారాయణ, శంకర్, అర్జున్ తదితర నాయకులు పాల్గొన్నారు.




# వివోఏల సమస్యలను పరిష్కరించాలి

## -సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు, రెవెన్యూ వీఆర్‌ఏల సంఘం నాయకులు

పినపాక ప్రభాతవార్త:



వీఓఏల శ్రమను గుర్తించి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతన రూ.26వేలు ఇవ్వాలని మరికొన్ని డిమాండ్‌లు చేస్తూ సంఘం సీఐటీయు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా వివోఏలు మండల కేంద్రంలో గల ఎంపీడీఓ కార్యాలయం ముందు నాలుగో రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వివోఏలు చేపట్టిన నిరసన ధర్నా కార్యాక్రమానికి మండల తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న విఆర్ఏలు గురువారం సంఘీభావం తెలియజేశారు. వీఆర్ఏల సంఘ నాయకులు మాట్లాడుతూ.. ఐకేపీలో క్షేత్రస్థాయిలో వివోఏలుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనం ఇస్తూ వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మండల తెదేపా అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు వివోఏల ధర్నాకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వివోఏల న్యాయమైన డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో బుక్ కీపర్‌గ విధులు నిర్వహిస్తున్న వివోఏలు కనీస వేతనం అందక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషిస్తున్నారని, అదేవిధంగా అన్లైన్‌లో రిపోర్టులు, సభ్యులతో మీటింగ్‌లు నిర్వహించి, ప్రభుత్వ సర్వేలు చేస్తూ ప్రజలకు బ్యాంకులకు మధ్య వారిధిగా ఉంటూ కోట్ల రూపాయలను ప్రజలకు బ్యాంకుల నుండి లోన్ రూపంలో ఇప్పిస్తూ, తిరిగి వారి వద్ద రికవరీ చేస్తూన్న పతికి రాష్ట్ర ప్రభుత్వం తమ శ్రమను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వివోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, అప్పటి వరకు ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏలతోపాటు వీఆర్ఏలు నరసింహారావు, రోశయ్య, జగదీష్, కొండయ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి మయంగా మారిన భూపాలపల్లి మున్సిపాలిటి

## టెండర్‌లు లేకుండా పనులు...

## మున్సిపాలిటిలో ఆ ఇద్దరిదే హవా..?

భూపాలపల్లి, ఎప్రిల్20, ప్రభాతవార్త



భూపాల పల్లి మున్సిపాలిటి అవినీతి మయంగా మారిందని, చైర్మన్, వైస్ చైర్మన్‌లు కౌన్సిలర్‌ల ప్రమేయం లేకుండా టెండర్‌లు అప్పగిం చటం జరుగుతుందని నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటి అవినీతిమయంగా మారిందని అనటానికి 20 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు చైర్మన్, వైస్ చైర్మన్‌ల మీద అవిశ్వాసం పెట్టడం నిదర్శనమని అన్నారు. మున్సిపాలిటిలో ఎటువంటి అభివృద్ధి పనులు జరిగినా చైర్మన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబులకు దక్కేలా చూస్తున్నారని, ప్రోటోకాల్ పాటించటం లేదని, కౌన్సిలర్‌ల తీర్మాణం లేకుండానే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించటం జరిగిందని ఆరోపించారు. మున్సిపాలిటిలో జరుగుతున్న అవినీతి విషయంలో రాబోయే రోజులలో కాంగ్రేస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు అంబాల శ్రీనివాస్, విడిదినేని అశోక్, పిప్పాల రాజేందర్, రవి, శ్రీనివాస్, రంజిత్, రజనీకాంత్, విజయ్, పృద్వీ, వెంకన్న, అనిల్ తదితరులు పాల్గోన్నారు.

# ఇల్లెందులో ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల్ని ఇల్లెందులో తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జగదాంబ సెంటర్లో 73 కిలోల కేకును ఆ పార్టీ నాయకుడు ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో కట్ చేసి వేడుక జరిపారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ 72 సంవత్సరాలు పూర్తి చేసుకొని 73వ ఏట అడుగుపెడుతున్న నారా చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని కోరారు. 28 ఏళ్లకే మంత్రిగా, 9 సంవత్సరాల 9 నెలల ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సేవలందించిన మహనీయుడని కొనియాడారు. హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపిన ఘనత ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఎన్నో అంతర్జాతీయ కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకు రావడంలో సీబీఎన్ పాత్ర కీలకమని అన్నారు. ఎంతో ఓర్పుతో, నేర్పుతో నేటి రాజకీయ నాయకులకు ఆయన ఎంతో ఆదర్శమని అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎంతో క్రమశిక్షణతో ముందుకు సాగుతారని రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా తెదేపాను అధికారంలోకి తీసుకొస్తారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకుడు చందావత్ రమేష్‌బాబు, సీనియర్ నాయకులు కారు నర్సన్న, శ్యామ్ తివారి, అయ్యోరి నాగరాజు, కంది రవిబాబు, శ్రీహరి, రామయ్య, గొగ్గెల రాజేష్, కొబ్బరి శివ, మాటేటా రత్నాకర్, నర్సింహారావు, శిల్ప వెంకటేశ్వర్లు, రమేష్, దేవరకొండ నవీన్, సంజయ్, ఆటో జానీ, తెలుగు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు పట్టణంలోని ఇల్లెందులపాడులోని ప్రభుత్వ ఖాజీ ఖతీబ్ మక్కా మజీద్‌లో గురువారం 100 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను రంజాన్ పండుగను పురస్కరించుకొని పంపిణీ చేశారు. రంజాన్ పండుగ నిరుపేదలు సమాజంలో సంతోషంగా జరపడానికి ఇస్లాంతో జకాత్ మెయిన్ స్తూపం ఎవరి దగ్గర అయితే ఏడున్నర తులాల బంగారం, ఏభై రెండున్నర తులాల వెండి సంవత్సరం వరకు నిల్వ ఉంటుందో, డబ్బు రూపంలో బ్యాంకులో సంవత్సరం వరకు ఉంటుందో వారు తప్పని సరిగా రూ.100కి రూ.200 చొప్పున జకాత్ ముస్లింలకు ఇవ్వాల్సి ఉంటుందని ఇస్లాం బోధిస్తుందని మత పెద్దలు తెలిపారు. రంజాన్ మాసంలో ఒక్క అల్లా కొరకు దానం చేస్తారో అల్లా తల ఒక రూపాయికి బదులుగా రూ.70 పుణ్యం కల్పిస్తాడని ఇస్లాం బోధిస్తుందని, పేద ముస్లింలకు, అనాథలైన వారికి మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఈ ముఖ్య ఉద్దేశంతోనే ఇల్లెందు మండలం కాజీ ఓ కతిబ్ మక్కా మసీద్ సమక్షంలో రంజాన్ కిట్స్ 100 మంది నిరుపేదలకు అందజేస్తున్నామని తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో అతిథులుగా మౌలానా మహమ్మద్ ఇనయతుల్లా, రషీద, ఎస్‌కె వై గౌస్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, కాంగ్రెస్ నాయకుడు జానీ, మసీద్ ప్రెసిడెంటు, ఇల్లెందులపాడు యువకులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉచిత శిక్షణా తరగతులు



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా, సేవా సమితి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ ఎస్ఐ, కానిస్టేబుల్ రాత పరీక్ష కొరకు ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణా తరగతులు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఎం.షాలేమురాజు మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. శిక్షణా తరగతులకు ముందుకొచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. జీవితంలో ఎంచుకున్న లక్ష్య సాధన కొరకు మరింతగా కృషి చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఒత్తిళ్లకు లోనవవద్దని సూచించారు. కార్యక్రమంలో రక్షణాధికారి పంజాల శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు జి.శ్రీహరి, కె.సాయిస్వరూప్, సివిల్ ఈఈ వెంకటేశం, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, సంగాల సుధాకర్‌లు పాల్గొన్నారు.

# ఎజెండా లేకుండా నాలుగు రోడ్ల కూడలిలో మాట్లాడే వారు నాయకులా..?

## - విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకుల విమర్శ




ఇల్లెందు, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ తాతా మధు మీద, బీఆర్ఎస్ మీద మద్దినేని స్వర్ణకుమారి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఇల్లెందు పట్టణ బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఒక జెండా ఎజెండా లేకుండా నాలుగు రోడ్ల కూడలిలో నిల్చొని బాటసారిలా మీ నాయకుడు పయనం చేస్తుండు. మీ పయనం ఎటో, మీ గమ్యం ఎటో, మీ దారి ఎలో మీకే తెలియదు ముందు అది తెలుసుకోండని ఎద్దేవా చేశారు. నారాయణపురంలో కేవలం రూ.5 వేల కాంట్రాక్టుతో జీవితాన్ని ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మీద, ఎమ్మెల్సీ తాతా మధు మీద తప్పుడు ఆరోపణలు చేసిన పొంగులేటి తన అనుచర వర్గం మద్దినేని బేబీ స్వర్ణకుమారి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ఎవరు ఏ స్థాయి అనేది మరిచి పోయి తప్పుడు, అసత్య ఆరోపణలు చేయడం రాజకీయ మంద బుద్ధికి నిదర్శనమన్నారు. వాపు చూసి బలుపు అనుకొని అప్పనంగా, అక్రమంగా సంపాదన చేసి కూడబెట్టుకున్న సంపాదనను చూసి బలుపు అనుకోవడం అవివేకమన్నారు. వెన్నుపోటు రాజకీయాలు మీ నాయకుడికి కొత్తేమీ కాదని, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓటమి కోసం ఏమి చేశారో గతాన్ని చూసుకోమని ప్రశ్నించారు. తాతా మధు మీద తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన గుణపాఠం త్వరలో చెబుతారని అన్నారు. విలేకరుల సమావేశంలో ఇల్లెందు మండల నాయకులు యలమద్ది రవి, పట్టణ ఇన్‌ఛార్జి సుదీర్ తోత్లా, ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, అధికార ప్రతినిధి కుంట నవాబు, నాయకులు సునేష్‌నాయక్, నీలం రాజశేఖర్, గంధాతి చంద్రావతి, బొప్పి భాగ్యలక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను గురువారం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఓపెన్ జిమ్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాకింగ్ ట్రాక్, టాయిలెట్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జీఎం ఆదేశించారు. కార్యక్రమంలో రక్షణాధికారి పంజాల శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారులు జి.శ్రీహరి, కె.సాయిస్వరూప్, సివిల్ ఈఈ వెంకటేశం, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఉపాధ్యాయులు సంఘాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బోడులో చలివేంద్రం ప్రారంభించిన ఎస్ఐ



ఇల్లెందు, ప్రభాతవార్త : టేకులపల్లి మండలం బోడు గ్రామంలో అక్కడి యువకులు, గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బోడు ఎస్ఐ రంజిత్ కుమార్, సర్పంచి ఇర్ప లక్ష్మీనారాయణలు గురువారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని కూడలి వద్ద (పాత పోలీస్ స్టేషన్) ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తాగునీటి దుర్వినియోగం చేయకుండా, వేసవి దాహార్తిని తీర్చే విధంగా ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు జగన్, గ్రామపెద్దలు శ్రీనివాస్, వీరభద్రం, సాంబయ్య, రమేష్, సైదులు, బస్వలింగం, హనుమంతు, బాలు, ముత్తయ్య, చంద్రశేఖర్, అనిల్, నందకిశోర్, సంతోష్, మణికాంత్, చంద్రశేఖర్, జగన్, సాయి పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లోనే వివరాలు ఇవ్వాలి



ఇల్లెందు, ప్రభాతవార్త : వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి ఉపాధ్యాయుడికి ఒక ట్యాబ్ ఇస్తారని, ప్రతి విషయం ఆన్‌లైన్‌లోనే సమర్పించాల్సి ఉంటుందని జిల్లా కోఆర్డినేటర్ నాగరాజశేఖర్ తెలిపారు. ఇల్లెందు మండల స్థాయి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వార్షిక సమీక్షా సమావేశం ఎంఈవో పిల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏహెచ్ఎస్ రొంపేడు పాఠశాలలో గురువారం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో రాబోయే విద్యా సంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్లు సైదులు, సతీష్‌కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టీవీఆర్ఎన్ స్వామి, యాదయ్య, వీరభద్రరావు, శారద, నాగేశ్వరరావు, లాలు, అనసూర్య, రమేష్, రిసోర్స్ పర్సన్స్ రాందాస్, నాగులస్వామి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రజాపంథా నిరసన




*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*
నిరుపేద ప్రజలకు ఇండ్లు, రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా నిత్యావసరాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ ప్రజాపంథా, పిఓడబ్ల్యూ, పివైఎల్‌ల ఆధ్వర్యంలో గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తినటానికి తిండి, కట్టు కోవడానికి బట్ట, ఉండటానికి ఇళ్ళు లాంటి కనీస సౌకర్యాల కోసం ప్రజలు కట కట లాడాల్సి వస్తుందని వాపోయారు. ప్రభుత్వం పేదలకు ఇళ్ళ స్థలాలు, స్థలం ఉన్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.5లక్షల చొప్పన రూ.10లక్షలు ఇంటి నిర్మాణం కొరకు ఇవ్వాలని, రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వాలు 10కేజీల సన్నబియ్యం మరియు 12రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని, పెరుగుతున్న ధరలను అదుపు చేసి సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ విల్సన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, కంగాల కల్లన్న, భూలక్ష్మి, బాడిస లక్ష్మణరావు, కుంజ అర్జున్, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాలచెరువులో కంటి వెలుగు కేంద్రం



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ కలపాల దుర్గయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మందపాటి మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ పైడి శ్రీనివాస్, ఆలా సత్యనారాయణ, అంజయ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

*వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 20:*
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు స్వర్ణాంధ్ర ప్రదేశ్ రూపకర్త శ్రీ నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు వరంగల్ తూర్పు నియోజక వర్గంలో టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆసియాలోనే అతిపద్ద వ్యవసాయ మార్కెట్‌లో భారీ కేక్ కట్ చేసి స్థానికి పేద ప్రజలకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిలువేరు రవిందర్ మాట్లాడుతూ వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను చంద్రబాబు నాయుడు ఆ కాలంలోనే పూర్తిచేసి ప్రజలకు అందజేయడం జరిగిందని అన్నారు. అదేవిందంగా డ్వాక్రా సంఘాల ద్వారా వడ్డీలేని ఋణాలు ఇచ్చి మహిళా సాదికారితకు మార్గం చూపిన మహానీయుడని అన్నారు. మహిళలు కట్టెల పొయ్యితో ఇబ్బందులు పడుతున్నారని దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొయ్యిలను అందించాడని తెలిపారు. యువతకు సిఎంఈవై పథకం కింద ఆర్ధిక సహాయం చేసి వారి జీవనోదిపాధి కల్పించిన గొప్ప నాయకుడు అన్నారు. ప్రజల గుండెల్లో తెలుగుదేశం జెండా పదిలంగా ఉందని చెప్పేసి ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే సిద్ధాంతంతో పుట్టిందని తెలుగు ప్రజలు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా తెలుగుదేశం పార్టీ నిలిచి పోతుందని ఈ సంధర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజవర్గం టిడిపి నాయకులు స్థానిక ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి



*దమ్మపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*
నిరుపేదలకు ఇళు ్ళ, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. దమ్మపేటలోని మార్కెట్‌యార్డు నుండి భారీ ర్యాలీ నిర్వహించి రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ స్వామికి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు అమర్లపూడి రాము మాట్లాడుతూ సొంత జాగా లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, జాగా ఉన్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇవ్వాలని, 12రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా ఇవ్వాలని, వంటగ్యాస్ 50శాతం సబ్సిడీతో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోడెం దుర్గమ్మ, కాక వెంకటేష్, తెల్లం నాగేష్, కురసం ముత్యాలరావు, బండి ఆదినారాయణ, రాముడు, ప్రసాద్, జోగారావు, సూరమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శిరీష



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ముష్టిన శిరీష నియామకం కాబడ్డారు. ఈ మేరకు గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో మాట్లాడుతూ తనకు మండల అధ్యక్షురాలిగా ఇచ్చినందుకు పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య, సున్నం నాగమణి, తుమ్మా రాంబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో నా వంతుగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు.

## మెచ్చాకు దొంతికుంట వాసుల వినతి



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దొంతికుంట ప్రాంతానికి చెందిన పలువురు గురువారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావును కలుసుకొని సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మెచ్చా స్వగ్రామమైన తాటిసుబ్బన్నగూడెం వెళ్ళి దొంతికుంట వీధులలో సిసి రోడ్లు, డ్రైనేజీలు లేక అనేక అవస్తలు పడాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 600పై చిలుకు కుటుంబాలు నివశిస్తుండగా సిసి రోడ్లు లేక వృద్ధులు, చిన్నారులు గుంతలతో ఇబ్బందులు పడుతున్నారని కావున రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. దీనిపై స్పందించిన మెచ్చా త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. మెచ్చాను కలిసిన వారిలో విప్పర్తి సత్యనారాయణ, బద్దె వెంకటేశ్వరరావు, చిన్న రాములు, దామోజి, గోపి, రజని, బ్రహ్మయ్య, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న వారపు సంత వేలం పాట

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
ఈనెల 27న అశ్వారావుపేట మేజర్ పంచాయతీ పరిదిలోని భద్రాచలం రోడ్డులో గల వారపు సంత వేలం పాట నిర్వహించనున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను సంతలో ఏర్పాటు చేసే దుకాణాల వద్ద నగదు వసూళ్ళు చేసుకునేందుకు గాను గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అట్టం రమ్య అధ్యక్షతన వేలంపాట నిర్వహించనున్నారు. ఆసక్తి గల వారు వేలంపాటలో పంచాయతీ నిబంధనల మేరకు పాల్గొనాలని కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు.




## ఫోన్ కాల్ ద్వారా పొంగులేటి పరామర్శ

### సిలెండర్ పేలి,ఇళ్ళు కోల్పోయిన బాధితులకు భరోసా



*దమ్మపేట రూరల్ ,ఏప్రియల్ 20 ప్రభాతవార్త :*
మండల పరిదిలోని ఆఖినేపల్లి పంచాయితీ,రంగువారిగూడెం గ్రామంలో సిలెండర్ ప్రేలి ఇళ్ళు దగ్దమైన ఘటనకు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం స్పందించారు. అశ్వారావుపేట నియోజకవర్గ పొంగులేటి అనుచరులు జారె ఆదినారాయణ తన బృందంతో కలిసి బాదితులను పరామర్శించారు. ఘటనకు సంబందించిన వివరాలు అడిగి తెలుసుకొని తమ నాయకుడైన పొంగులేటికి పరిస్థితిని వివరించారు. దానికి ఫోన్‌కాల్ ద్వారా స్పందించి వెంటనే తక్షణ సహాయం క్రింద రెండు కుటంబాలకు కలిపి 10వేలరూపాయలు అందించారు. బాదితులు పొంగులేటితో ఫోన్‌లో మాట్లాడగా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అక్కడ ఉన్న స్థానికులు సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో చిన్నశెట్టి యుగందర్, చక్రాల మల్లేశ్వరరావు, పర్వతనేని ప్రసాద్,ప్రవీణ్, శ్రీధర్, వెంకటేశ్వరరావు,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



*దమ్మపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*
దమ్మపేట మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూడాలని అన్నారు. అదే విధంగా రైతులు కూడా దళారులతో ఇక్కట్లు పడకుండా ఈధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, పోతినేని వెంకటరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, యార్లగడ్డ బాబు, అబ్దుల్‌జిన్నా, చిట్టిబాబు, రామభద్రం, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బేరన్ దగ్ధం

*దమ్మపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు పొగుకు బేరన్ దగ్ధమైన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని రాచూరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లచ్చాపురం గ్రామానికి చెందిన మోతుకూరు శ్రీను అనే రైతుకు చెందిన పొగాకు బేరన్‌లో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. దీంతో పొగాకు, బేరన్ అగ్నికి ఆహుతయింది. ఈ ప్రమాదంతో దాదాపు రూ.10లక్షల మేర నష్ట వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

# అగ్నిప్రమాదం జరిగితే 101కు సమాచారం ఇవ్వాలి

### -సిలిండర్ ప్రమాదాలపై అవగాహన

*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 20*

అనుకోకుండా అగ్నిప్రమాదాలు జరిగితే తక్షణమే 101కు సమాచారం అందించే అగ్ని మాపక సేవలు అందుబాటులోకి వస్తాయని సిబ్బంది రామారావు, వెంకటేశ్వర్లు అన్నారు. అగ్ని మాపక వారోత్సవాలలో బాగంగా కారేపల్లిలో అగ్ని ప్రమాదాల నివారణపై గురువారం అవగాహన కల్పించారు. ప్రదానంగా ఇటీవల కాలంలో గ్యాస్ సిలిండర్‌తో ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై



ప్రత్యక్షంగా డెమో నిర్వహించారు. సిలిండర్ గ్యాస్ ద్వారా మంట వచ్చినపుడు ఆర్పి వేసే విధానాన్ని వివరించారు. మండుతున్న సిలిండర్‌ను మంటలార్పుతున్న క్రమంలో ఖాళీ బకెట్‌గాని, బస్తాతో మూసివేస్తే మంట ఆరిపోతుందన్నారు. అగ్ని విషయంలో ఏ మాత్రం అజాగ్రత్త పనికిరాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలలో భారీ ప్రమాదాలు జరగకుండా కాపాడడం అగ్ని మాపక ప్రధాన లక్ష్యమన్నారు ఏదైనా ప్రమాదం సంబవించినపుడు కంగారు పడి మనోధైర్యాన్ని కోల్పోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. తక్షణమే అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించేపుడు పేరు, ఫోన్‌నంబర్, ప్రమాద ప్రదేశం, చిరునామా వివరాలను తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో బి కన్నయ్య, బి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా




*వైరా, ఏప్రిల్20,ప్రభాతవార్త:*

సిపిఐ(ఎంఎల్), ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇళ్ళు స్థలం ఉన్నవారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షలతో ఇళ్ళు నిర్మించాలని, ఇళ్ళ స్థలం లేనివారికి ఇళ్ళ స్థలం ఇవ్వాలని డిమాండ్‌లతో సిపిఐ(ఎంఎల్), ప్రజాపంథా కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె.అర్జున్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాశం అప్పారావు, తడికమళ్ళ సీతారాములు, వడ్డే సత్యం,కొల్లి నాగేశ్వరరావు, సోములు, చింతల వెంకటేశ్వర్లు,గడ్డం లక్ష్మణ్, గండికోట లక్ష్మణ్, మేడికొండలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్నాక్స్ అందజేత



*వైరా, ఏప్రిల్20,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో స్నాక్స్, సమోసాలను రవి చంద్ర బాలాజి బెంగుళూరు అయ్యంగార్ బేకరీ, విమల దంపతులు వారు రూ.3వేలతో వారి ధాతృత్వంతో గురువారం వైరా మహాలక్ష్మి అమ్మవారి గుడి దగ్గర గవర్నమెంట్ సిపిఎస్ స్కూల్ నందు 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు సుమారు 30 మంది చిన్నారులకు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, విడిజి2ఈ నంబూరి మధుసూదన్‌రావు, అబ్బూరి రమేస్, రాయల కృష్ణారావు, స్కూల్ హెడ్మాస్టర్ ఎం.మోహన్‌రావు, టీచర్లు ఎల్.స్వప్న, ఎండి.సలీమాబేగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

*వైరా, ఏప్రిల్20,ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రాబాబునాయుడు 74వ పుట్టినరోజు వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయం నందు కేక్ కట్ చేసి ఘనంగా కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెరకూరి చలపతిరావు మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల్లో బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తెలుగు ప్రజలకు అండగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కిలారు సరేంద్ర, పర్సా రామకృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు నూకవరపు అయ్యప్పచౌదరి, తెలుగు మహిళా కార్యదర్శి కొండపల్లి లింగమ్మ, మాజీ సొసైటీ అధ్యక్షులు మందడపు మధుసూదన్‌రావు, సీనియర్ నాయకులు మోత్కూరి వెంకటేశ్వరరావు, బొల్లేపల్లి శ్రీను, చావా కాంతారావు, అంజిరావు, రమేష్, ప్రదీప్, హరి రమేష్, అర్జున్, రాము, మురళి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## సేవా తత్వం అంటే ఇదే



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 20*

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్యచికిత్స పొందుతున్న నానునగర్ తండా సర్పంచ్ మాలోతు రాంజీ తన ఆరోగ్య స్తితి బాగోలేకున్నా చీమలపాడు సిలిండర్ పేలిన ఘటనలో మృతి చెందిన బానోతు రమేష్ కుటుంబానికి ఆర్దిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్న వైనమిది. చీమలపాడు పేలుడు ఘటనలో మృతి చెందిన బానోతు రమేష్ కుటుంబానికి సర్పంచ్ రాంజీ భార్య చిట్టి గురువారం బాదిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్దిక సహాయం అందజేసారు. తన భర్త రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకోకపోయిన ఎదుటి వారి కష్టాలను అవగాహన చేసుకుని తనవంతు సహకారం అందించటం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేసారు.

## కార్యదర్శుల ఉద్యోగాలను పర్మినెంటు చేయాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 20*

గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ గురువారం పంచాయతీ కార్యదర్శులు నల్లబ్యాడ్జి ధరించి నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా కార్యదర్శులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు సంబందించి పెండింగ్‌లో ఉన్న రెగ్యులైజేషన్ ప్రక్రియ అమలు జరగకపోతే నిరవదిక సమ్మె చేపడతామన్నారు 4 సంవత్సరాల ప్రొహిబిషన్ పూర్తి చేసుకున్నా జీవో అమలు చేయలేదని అన్నారు రాష్ట్ర ప్రబుత్వం కార్యదర్శుల సమస్యలను పట్టించుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్యానిరంజన్, తేజావత్ సీమశ్రీ, గుగులోతు ప్రేమ్ కుమార్, ఆంగోతు రఘు, రాకేష్, ఉమ తదితరులు పాల్గొన్నారు.




## ఇంటిస్థలాలు మంజూరు చేస్తూ నిర్మాణానికి నిదులు ఇవ్వాలి




*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 20*

నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇళ్ల స్తలాలు కేటాయిస్తూ ఇంటి నిర్మాణాలకు నిదులు మంజూరి చేయాలని ఎన్డీ -ప్రజాపంథా కార్యదర్శి ఆవుల అశోక్ డిమాండ్‌చేసారు. కారేపల్లిలో గురువారం బస్టాండ్ సెంటర్‌నుండి ఎంఆర్ఓ కార్యాలయం వరకు మహిళలు కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహించారు, ఎంఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మండల తాహశీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ. 5లక్షలు మంజూరి చేసి నిరుపేదలకు ఇంటి సౌకర్యం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదవారు బతకడం కష్టంగా ఉందని, తినడానికి తిండి, కట్టుకోవడానికి దుస్తులు, ఇళ్లు లేకుండా అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తానని చెప్పి వాటిని విస్మరించినట్లు ఆరోపించారు. అనేక మార్లు డబుల్ బెడ్ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసి నీరిక్షిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇళ్ల నిర్మాణాలకు నిదులు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ప్రజాపంథా సంయుక్త మండల సహాయ కార్యదర్శి ఎన్వి రాకేష్, నాయకులు లక్ష్మీనర్సు, లక్ష్మీనారాయణ, వేములపల్లి వీరన్న, కోయిల శ్రీను, వడ్డె వెంకటేశ్వర్లు, చల్లా రాజు, బాలు, స్వర్ణపాక అనసూయ, వేములపల్లి రమేష్ రాంచందర్ పాల్గొన్నారు

## లక్ష్మణ్‌కు బిఆర్ఎస్ నేతల నివాళి



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 20*

సింగరేణి మండలం చీమలపాడులో సిలిండర్ పేలిన ఘటనలో మృతి చెందిన ధర్మసోతు లక్ష్మణ్ చిత్రపటానికి గురువారం మండల బిఆర్ఎస్ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి బిఆర్ఎస్‌పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయ సహకారాలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు సక్రాం, లాకావత్‌లక్ష్మణ్, బానోతు శంకర్, సొసైటీ డైరక్టర్లు డేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, నాయకులు ముత్యాలరావు, రమేష్, ప్రసాద్, బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కామేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం పొన్నెకల్ సబ్ స్టేషన్ పరిధిలోని పొన్నెకల్, బర్లగూడెం గ్రామాలతోపాటు ఫీడర్ పరిధిలోని గ్రామ ప్రజలకు శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా ఉండదని కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు గురువారం తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# కాలనీ ఇళ్ళకు రూ. 10 లక్షలు మంజూరు చేయాలి

పెనుబల్లి, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)

ఇళ్ళ స్థలం ఉన్న అర్హులైన పేదలకు ఇంటి నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 5 లక్షల చొప్పున రూ. 10 లక్షలు మంజూరు చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం పెనుబల్లి మండల తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇండ్ల కాలనీలు వస్తాయెమోనని వేచి చూసి భంగ పడ్డామని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయితీలో వందల మంది పేదలు ఇళ్ళ స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. రేషన్ దుకాణాల ద్వారా 12 రకాల నిత్యావసర వస్తువులను ఉచితంగా అందజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు కేజీలు, కేంద్ర ప్రభుత్వం ఐదు కేజీల చొప్పున ఒక్కో మనిషికి 10 కేజీల సన్నబియ్యం, గ్యాస్ సిలిండర్ రూ. 500/-లకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లింగగూడెం, రంగారావు బంజర్, చౌడవరం గ్రామస్థులు సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి బీరెల్లి లాజర్, పార్టీ కార్యకర్తలు వసంత వెంకటి, మాచిబోయిన వెంకట నర్సయ్య, వల్లెబోయిన వెంకటేశ్వరరావు, కణితి వెంకట రామారావు, కోలా వెంకటేశ్వరమ్మ, కలకోట భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## సత్తుపల్లి వార్త

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



కల్లూరు, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి బీరవల్లి రఘు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఎంపిపి బీరవల్లి రఘు గురువారం ప్రారంభించారు. సర్పంచ్ దేవరపల్లి అరుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిడిఓ బి. రవికుమార్, వీరస్వామి, ఉప సర్పంచ్ రమాదేవి, సొసైటి డైరెక్టర్ దేవరపల్లి భాస్కరరావు, గ్రామ కార్యదర్శి రాంబాబు, వైద్యులు తబస్సుమ్, సాకేత్, పర్యవేక్షకులు శ్రీకర్, గ్రామ ప్రముఖులు నాగ ప్రసాద్, మాజీ ఎంపిటిసి వేము కృష్ణ, ఎఎన్ఎం, ఆశ, వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సహాయం



పెనుబల్లి, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)

బ్రెయిన్‌ట్యూమర్‌తో బాధపడుతున్న చిన్నారి వైద్యానికి దాతలు రూ. 70 వేలు ఆర్థిక సహాయం చేశారు. మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన 9 ఏళ్ళ చిన్నారి క్రిష్టోఫర్ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతుండగా ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారి కుటుంబానికి లంబాడి ఫౌండేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, కృష్ణా జిల్లా మైలవరం సబ్ రిజిస్ట్రార్ బాణోత్ జగన్ రూ. 50 వేలు, అతని మిత్రుల ద్వారా రూ. 20 వేల నగదును బాలుడి తండ్రి సానిక చెన్నారావుకు అందజేశారు. చిన్నారి చికిత్సకు అవసరమైన నగదును మరి కొంత ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండలపాడు గ్రామానికి చెందిన జోనెబోయిన అన్నపూర్ణ చిన్నారి చికిత్స కోసం రూ. 5 వేల నగదును బాలుడి తండ్రికి అందజేశారు.

## ప్రజాపంథా ఆధ్వర్యంలో ధర్నా




తల్లాడ, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)

సొంత స్థలం లేని వారికి ఇళ్ళ స్థలాలు, సొంత స్థలం ఉన్న వారికి నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ గంటా శ్రీలతకు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె లాల్‌మియా మాట్లాడుతూ పేదల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించి ప్రభుత్వాల మెడలు వంచి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, జి. పుల్లమ్మ, జి. వీరభద్రం, జాన్‌మియా, సిహెచ్. రవి, కిసిందరావు, నాగేశ్వరరావు, నరసింహారావు, ఉపేందర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్లకు శంకుస్థాపన



తల్లాడ, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీలో చర్చి నుండి సెంటర్ వరకు, ప్రధాన రహదారి దగ్గర వైఎస్సార్ కాలనీలో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు సర్పంచ్ మారెళ్ళ మమత గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి వేణు, నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, వార్డు మెంబర్ గొడ్ల కాటయ్య, గోవిందు సురేష్, వెంకటరత్నం, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామానుజవరంలో కంటి వెలుగు ప్రారంభం



తల్లాడ, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ శీలం కోటారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీందర్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకటలాల్, బద్దం కోటిరెడ్డి, జీవిఆర్, పంచాయితీ కార్యదర్శి కటికి శ్రీనివాసరావు, డాక్టర్ రత్నమనోహర్, బి. శ్రీనివాస్, అమృతరాజు, వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ నూతన కమిటీ ఎన్నిక

తల్లాడ, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త)

తల్లాడ మండల ఫొటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులుగా అన్నారుగూడెంకు చెందిన గొడ్ల శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ జిల్లా నాయకులు ఆదేశాల మేరకు గురువారం నిర్వహించిన నూతన కమిటీ సమావేశంలో కార్యదర్శిగా శీలం కరుణాకర్‌రెడ్డి, కోశాధికారిగా సూరిబాబులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి



పెనుబల్లి రూరల్, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త):

మండలంలోని వీవోఏలు అందరూ ఏపీవో నాగ పుల్లారావుకు పలు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును గురువారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26 వేలు చేయాలని, ఆరోగ్య భీమా, ఇన్సూరెన్స్ రూ. 10 లక్షలు ఇవ్వాలని, అందరికీ ఏక రూప దుస్తులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పలు డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రా లీల, ధనలక్ష్మీ,దొంతు మహేశ్వరి, వేము శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



పెనుబల్లి రూరల్, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త):

తెలుగుదేశం జాతీయ అ ధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మైనార్టీ సెల్ నాయకుడు సయ్యద్ బాబు స్వగృహం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. అనంతరం చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ముస్లీం సోదరులకు సయ్యద్ బాబు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కనగాని సాంబశివరావు, పోట్రు రామారావు, తుమ్మలపల్లి రాజేశ్వరరావు, యలమత్తి నాగార్జునరావు, సయ్యద్ బాబు, ఒరుగంటి శ్రీను, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.



# మతోన్మాద బిజేపీని తరిమి కొడదాం

### - దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేటర్లకు కట్టబెడుతున్నారు -బిజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యం- హేమంత్‌రావు



**ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :** మానవాళికి పెను ప్రమాదంగా పరిణమిస్తున్న బిజేపిని తరిమి కొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సీపీఐ జాతీయ సభ్యులు భాగం హేమంత్‌రావు ప్రజలకు పిలుపు నిచ్చారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని రామన్నపేట, కామంచికల్, దారేడు, పడమటి తండా గ్రామాల్లో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. తొలుత ఆయా గ్రామాల్లోకి వచ్చిన యాత్రకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి యాత్ర కొనసాగ్గా మార్గమధ్యలో గల సిపిఐ సీనియర్ నాయకులు హనుమంతు కృష్ణయ్య, మాదాల వీరభద్రం స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిజేపి కేవలం మత చిచ్చుని ప్రేరేపించడానికి పాలన చేస్తూ మహిళలు, దళితులు, ముస్లింలను అణిచివేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు.దేశంలో అన్నదమ్ములాంటి ప్రజల మధ్యమత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటుందని దుయ్యబట్టారు. బిజేపి చెర నుండి దేశాన్ని రక్షించడానికి సిపిఐ జాతీయ సమితి ప్రజాపోరు యాత్రను సంకల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్ ఏపూరి లతాదేవి, ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి తోట రామంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడికంటి చిన్న వెంకటరెడ్డి సింగు నరసింహారావు, రావిశివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు ఏరాజకీయ పార్టీ సీటు కేటాయించినా మద్దతు ఇస్తాం

### -బిసి జేఏసి జిల్లా కన్వీనర్ పాల్వంచ రామారావు వెల్లడి
### -పాలేరు బిసి జేఏసి కన్వీనర్‌గా 'పాగర్తి సుధాకర్' నియామకం





**నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** బిసిలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతో ఉందని, రాబోయే ఎన్నికలలో ఏరాజకీయ పార్టీ నుంచి బిసిలకు సీటు కేటాయించినా బిసి జేఏసి మద్దతును ఇస్తుందని బిసి జేఏసి జిల్లా కన్వీనర్ పాల్వంచ రామారావు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలలో బిసిలు ఉన్నారని, కానీ, ఎన్నికలలో పోటీ చేసేందుకు ఏరాజకీయ పార్టీ కూడా బిసిలకు సీటు కేటాయించడం లేదని ఆయన చెప్పారు. అనంతరం జరిగిన పాలేరు నియోజకవర్గం బిసి జేఏసి సమన్వయ సమావేశంలో బిసి జేఏసి జిల్లా కన్వీనర్ పాల్వంచ రామారావు మాట్లాడుతూ చట్ట సభలో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని, బిసిలకు బిసి బందు ప్రభుత్వం ప్రకటించాలని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో బిసి భవనం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. రాబోయే ఎన్నికలలో పాలేరు నియోజకవర్గం నుంచి ఏరాజకీయ పార్టీ అయినా బిసిలకు సీటు కేటాయించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గం బిసి జేఏసి కన్వీనర్‌గా కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన పాగర్తి సుధాకర్‌ను నియమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో బిసి సంఘం పాలేరు నియోజకవర్గం స్థాయి నాయకులు అన్నారపు రాములు, మారిశెట్టి వెంకటేశ్వర్లు, సత్యనపల్లి రాము, పంతంగి నర్సింహారావు, బండి బ్రహ్మం, గోపి, క్రాంతి, శ్రీను, వెంకటాచారీ తదితరులు పాల్గొన్నారు.

## 60శాతం జనాభా కలిగిన బీసీల సంక్షేమం ఎక్కడ..?



**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో న60శాతం బీసీ జనాభా కలిగిన రాష్ట్రంలో బీసీ సంక్షేమాన్ని పట్టించుకోకుండా నియంత్రత పరిపాలన సాగిస్తున్నాడని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అద్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి గురువారం పేర్కొన్నారు. దమ్మాయిగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ సంక్షేమాన్ని గాలికి వదిలి బీసీ కార్పొరేషన్ రుణాలను పక్కనపెట్టి పట్ల పక్షపాత దోరణి అవలంబి స్తున్నాడన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలలో గతంలో 37శాతం రిజర్వేషన్ ఉంటే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం 20శాతానికి తగ్గించిందని దానిఇన 50శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో పార్లమెంట్ సభలలో ఈ సమస్యను లేవనెత్తినట్లు అని వివరించారు. బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల సైదులు యాదవ్, డివిజన్ అద్యక్షులు గుండా గోవర్ధన్, డివిజన్ కార్యదర్శి అన్నబత్తుల కృష్ణ, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పడిసిన బోయిన రమేష్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లగిశెట్టి మహేష్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాసాని బ్రహ్మం, ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను సత్వరమే రెగ్యులర్ చేయాలి

## ఇచ్చిన హామీని అమలు చేసి చిత్తశుద్ధిని సర్కార్ చాటుకోవాలి

### 28 నుంచి సమ్మెకు సై
### మండల అధ్యక్షులు గుగులోత్ నెహ్రూ



**కామేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను సత్వరమే రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ నెహ్రూ,ఉపాధ్యక్షులు బి.రవికుమార్ డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీని అమలు చేసి చిత్తశుద్ధిని సర్కార్ చాటుకోవాలని కోరారు.కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు ప్రసంగించారు.

ఈ నెల 28లోగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులందర్నీ రెగ్యులరేషన్ చేయాలని అన్నారు.లేని యెడల సమ్మె నిర్వహిస్తామని స్పష్టం చేశారు.నల్లబ్యాడ్జిలుధరించి హాజరైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అందరూ సమ్మెకు సై అన్నారు.ఇది వరకే కామేపల్లి మండల పరిధిలోని పంచాయితీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీవో జీవీఎస్‌లకు సమ్మె నోటీసును అందించారు.<sup></sup>ంగ్యులేషన్ కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె నోటీసును వారు ఇవ్వడం జరిగింది.ఒక నోటిఫికేషన్ వన్ రెగ్యులేషన్ అనే నినాదంతో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పెండ్ర అనిల్‌కుమార్,మండల మహిళ అధ్యక్షురాలు హట్కర్ పార్వతి, అనురాధ,భార్గవి,బి.వెంకటేష్, సురేష్, రాజేష్, రవి, టి.రమేష్, రవికుమార్, మోహన్,విజయ, భార్గవి, అనిల్, డి.రమేష్, కోటేష్,చరణ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపంథా ఆధ్వర్యంలో ధర్నా




**నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇళ్ళ స్థలాలు ఉన్న పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10లక్షలతో ఇళ్ళ నిర్మాణాలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం నేలకొండపల్లి లోని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం, స్థానిక మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వారు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, ప్రగతిశీల బివోసి జిల్లా నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ నేలకొండపల్లి, ముదిగొండ సంయుక్త మండలాల కార్యదర్శి చిర్రా బిక్షం, నాయకులు యోహన్, దామల్ల రామదాసు, పివోడబ్ల్యూ నాయకులు ఎస్‌డి షకీల, గూడెల్లి లక్ష్మీ, ఏఐపికేఎంఎస్ మండల కార్యదర్శి పగిడికత్తుల నాగేశ్వరరావు, నాయకులు గూడెల్లి పెద్ద వెంకన్న పాల్గొన్నారు.

## వీరబాబుకు ఘనంగా సన్మానం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ప్రముఖ కవి, అనాసాగరం గ్రామ మాజీ సర్పంచ్ చిలకబత్తిన వీరబాబుకు గురువారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నందు ప్రజాప్రతినిధులు, మండల అధికారులు ఘనంగా సన్మానించారు. గత ఏడాది డిసెంబర్ 24వ తేదీన ప్రపంచ తెలుగు మహాసభలలో 'ఉత్తమ కవి'గా అవార్డు పొందిన చిలకబత్తిన వీరబాబుకు నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో కే.జమలారెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రముఖ కవి చిలకబత్తిన వీరబాబు భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు పొందాలని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, ఇజిఎస్ ఏపివో ఆర్.సునిత, టైపిస్టు హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇళ్ళ స్థలాలు లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి



**కామేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** పండితాపురం గ్రామంలో 20సంవత్సరాలుగా ఇళ్ళ స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోవడానికి స్థోమత లేక పట్టాలు కట్టుకొని గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద ప్రజలకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్‌వి రాకేష్ డిమాండ్ చేశారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు.అనంతరం తహాశీల్దార్ కోట రవికుమార్‌కు డిమాండ్లతో కూడిన మెమోరాండంను అందజేశారు.ఈ కార్యక్రమంలో చల్లా రాజు,జి.రాంబాబు, ఎల్లయ్య, వీరబాబు,వెంకన్న,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ రంగ కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

**- పోస్టర్‌ను విడుదల చేసిన కలెక్టర్ అనుదీప్**



**కొత్తగూడెం, ఏప్రిల్ 20 – ప్రభాతవార్త:**
భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి, కార్మికశాఖ ద్వారా రిజిష్టర్ చేసుకున్న కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అనానసరు. కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహణపై కార్మికశాఖ తయారు చేసిన సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు కరపత్రాన్ని ఐడీవోసీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రతీ గ్రామంలో ఆరోగ్య పరీక్షల క్యాంపులు జరుగుతున్నాయని, ప్రత్యేకంగా కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని వచ్చేనెల 1,2,3 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించేందుకు చరనయలు చేపట్టాలని కార్మిక అధికారులను ఆదేశించారు. కార్మికులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమని, ఏ ఒక్కరినీ వదలకుండా ప్రతీ ఒక్కరికీ వైద్య పరీక్షలు చేపించాలని ఆయన చెప్పారు. కార్మికులకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన పని విధానాల గురించి సంపూర్ణంగా తెలియదు కాబట్టి నిర్మాణ రంగ కార్మికులు వివిధ పని సంబంధ ప్రమాదాలకు గురవుతుంటారని, అలాంటి వారి ఆరోగ్య పరిరక్షణ అత్యంత అవసరమని చెప్పారు. వైద్య పరీక్షలు చేయించుకోవడానికి కార్మికులు తమ ఆధార్ కార్డు, కార్మికశాఖ జారీ చేసిన నిర్మాణ రంగ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ షర్ఫుద్దీన్, సీఎస్‌సీ హెల్త్ కేర్ జిల్లా కో ఆర్డినేటర్ షేక్ అక్బర్ ఆలీ, సీఎస్‌సీ హెల్త్ కేర్ క్యాంపు కో ఆర్డినేటర్ జి.మహేష్‌లు పాల్గొన్నారు.

**– ముందస్తు ఆరోగ్య పరీక్షలు నిర్వహణ వల్ల ప్రయోజనాలు…**

1. వ్యాధిని ముందుగానే కనిపెట్టవచ్చు.
2. అధునాతన వైద్య చికిత్సల కోసం సులభంగా ఆస్పత్రిలో చేరవచ్చు.
3. పనిచేసే చోట ఉత్పాదకత పెరుగుతుంది.
4. మెరుగైన జీవితం కోసం ఆరోగ్య సంరక్షణ, క్షేమం సులభంగా పొందవచ్చు.
5. 50కి పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిసా నతరని చెప్పారు.



# రెవెన్యూ పనులు త్వరితగతిన పరిష్కరించాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**
రెవెన్యూ పనులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహశీల్దార్లతో టిఎం–33, జీఎల్ఎం సక్సేషన్, జీవో 58,59, బల్క్ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సంబంధ దరఖాస్తులపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. టిఎం-33కు సంబంధించి 2022 సంవత్సరం వరకు వచ్చిన దరఖాస్తుల్లో పెండింగ్ వున్న వాటిని వచ్చే వారంలోగా పరిష్కరించాలని, జీఎల్ఎం సక్సేషన్‌కు దరఖాస్తుల ఫైళ్ల వెంటనే సమర్పించాలన్నారు. జీవో 58 అమల్లో భాగంగా ఇప్పటి వరకు 3,500 పట్టాలు పంపిణీ చేసినట్లు, కటాఫ్ తేదీ పొడిగించబడినందున ఇంతవరకు దరఖాస్తు చేయని వారిని, దరఖాస్తు చేసి తిరస్కరణకు గురైన వారిని ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జీవో 59 అమల్లో భాగంగా డిమాండ్ మేరకు లబ్ధిదారులు మొత్తం చెల్లించేలా చూడాలని, ఖమ్మం డివిజన్‌లో 26 కోట్ల రూపాయలు డిమాండ్ ఉండగా, 4 కోట్ల రూపాయలు వసూలు అయినట్లు, అదేవిధంగా కల్లూరు డివిజన్‌లో 40 కోట్ల డిమాండ్ ఉండగా, ఇప్పటికి 5 కోట్లు వసూలైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ దరఖాస్తుల విచారణ ఎప్పటికప్పుడు చేస్తే దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. ఈ పథకాన్ని ప్రభుత్వం గ్రీన్ ఛానల్ క్రిందకు తెచ్చినందుకు బడ్జెట్ కొరకు వేచి ఉండాల్సిన అవసరం లేదని, తహశీల్దార్లు తమకు వచ్చిన దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకొని మంజూరుకు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, డీఆర్వో శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు వెంకటేశ్వర్లు, రాంబాబు, సత్యనారాయణ, హౌజింగ్ డిఈ కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలి

**-అన్నివర్గాల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం**
**-మణుగూరు ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**





**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:**
అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, వచ్చే ఎన్నికలల్లో విజయం మనదే అని, ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం విజయనగరం గ్రామంలోని శ్రీసమ్మక్క సారక్క ఆలయం వద్ద నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మణుగూరు పట్టణ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమయ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీచ మనదేశ సంసదను కార్పోరేటర్లకు దోచిపెడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయపరంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్రం నిలిపివేస్తూ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి కూలీల పొట్టకొట్టి పెట్టుబడిదారుల కడుపులు నింపుతుందని మండిపడ్డారు. వివిధ రంగాల్లో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధిస్తూ అభివృద్ధిలో దేశంలోనే వేగంగా దూసుకు పోతుందన్నారు. పినపాక నియోజ కవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నానని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ న్యాయకత్వంలో నిధుల కొరత లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాని అన్నారు. తొలుత ఆయన బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, కోలేటి భవానిశంకర్, కుర్రి నాగేశ్వరరావు, ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, యూసఫ్ షరీఫ్, తాళ్లపల్లి యాదగి రిగౌడ్, వి. ప్రభాకర్‌రావు, ఎన్ఎన్‌రాజు, రవిప్ర సాద్, కత్తి రాము, వట్టం రాంబాబు, కీసర శ్రీనివాసరెడ్డి, జీవీ, జావీద్ పాషా,పాకాల రమాదేవి, తుంగల చంద్రకళ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# నాటకీయ పరిణామంలో ఇసుక సొసైటీ ఎన్నిక వాయిదా

**-సొసైటీ ఇన్స్పెక్టర్ చేతిలో చింపివేత**
**-ఎన్నిక విధులకు ఆటంకం కలగడంతో సొసైటీ ఎన్నిక వాయిదా**





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామపంచాయతీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ట్రైబల్ మహిళ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శుల ఎంపిక ప్రక్రియ గురువారం తూరుబాక గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సంఘం మహా జనసభను అధికారులు నిర్వహించారు. సొసైటీలోని 21 మంది మహిళా సభ్యులు ఉండగా ఎన్నిక నిర్వహించే సమయానికి 14 మంది సభ్యులు హాజరయ్యారు. ఎన్నిక సమయాన్ని అధికారులు ముందుగా తెలిపి, సమయంలోపు సభ్యులంతా హాజరుకావాలని తెలిపారు. 14 మంది సభ్యులు హాజరవ్వడంతో ఇచ్చిన సమయం ముగియడంతో కార్యాలయ గేటును మూసివేశారు. మిగత సభ్యులు అక్కడికి చేరుకుని మమ్ములను లోనికి పంపాల్సిందిగా మరికొంత మంది అర్హులైన మహిళా సభ్యులను సొసైటీలో చేర్చుకోవాలని నినాదలు చేశారు. దుమ్ముగూడెం సిఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. కానీ నాటకీయ పరిణామం జరిగి కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడను దూకి ఎన్నిక నిర్వహించే అధికారి అయిన సీనియర్ ఇన్స్పెక్టర్ ఎస్ఆర్ హనుమాన్ చేతిలో ఉన్న ఎన్నికల పత్రాలను చింపివేశారు. దీంతో బిత్తరపోయిన ఎన్నికల అధికారి చేసేది ఏమిలేక సొసైటీ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలను వాయిదా వేశారు. గత సంవత్సరం సొసైటీ ఇసుక సొసైటీ ఫామ్ అవ్వగా అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. సంవత్సరం కాలం గడవడంతో వాళ్ల కాల పరిమితి ముగియడంతో మరల అధ్యక్ష కార్యదర్శుల ఎంపిక కోసం అధికారులు ఈ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. ఎన్నికల విధులకు ఆటంకం కలిగించడం వలన కొంత మంది సంఘ సభ్యుల మధ్య ఏకాభిప్రాయం లేనందున ప్రస్తుత పరిస్థితిలో సంఘ మహా జన సభను కొనసాగించడం వీలు పడటం లేదని మహజన సభను వాయిదా వేస్తున్నట్లు సీనియర్ ఇన్స్పెక్టర్ హనుమాన్ మిగత సభ్యులకు తెలిపారు. ఏది ఏమైనా తురిబాకా ఇసుక సొసైటీ ఎంపిక విషయంలో అనేక నాటకీయ పరిణమలు చోటు చేసుకుంటున్నాయి. అర్హులైన కొంతమంది ట్రైబల్ మహిళలను సొసైటీలో చెర్చుకోవాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. సొసైటీ అధ్యక్ష కార్యదర్శుల ఎంపిక తరువా అర్హులైన వారిని సొసైటీలో చేర్చుకునే అవకాశం ఉందని గతంలో పని చేసిన సొసైటీ అధ్యక్షురాలు అభిప్రాయపడింది.